


www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

EDITOR: SHAIK.YACOOB PASHA PAGES: 12 VOLUME: ISSUE: COST: 3/- TELANGANA

శనివారం 26 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 120 వెల : రూ.3/- తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మామునూరు ఎయిర్‌పోర్టులో కదలిక

భూసేకరణకు రూ.205 కోట్లు విడుదల



# నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్


### ఇలాంటి వ్యాజ్యంతో గేట్లు తెరిచినట్లే -పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం



**న్యూఢిల్లీ,జూలై25:**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు- పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ నిర్వహించేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది.జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు- చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని

# ఐదోరోజూ సాగని పార్లమెంట్

### ఉభయ సభల్లో విపక్షాల నిరసన
### సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు



**న్యూఢిల్లీ,జూలై25:**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే..చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ జరపనున్నట్లు తెలిపారు. సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల

# బెంగాల్ తీరం దాటిన వాయుగుండం

## నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు

**హైదరాబాద్,జూలై25**
వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చియ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్- బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు- సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం,



# తెలంగాణ కుల గణనతో హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్

### బిసిరిజర్వేషన్లను నీరుగార్చే కుట్రలో బిజెపి
### కాంగ్రెస్ ఢిల్లీ సమావేశలల్లో అన్ని అంశాలు చర్చించాలి
### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై25:**
ఢిల్లీలో అఖిల భారత నాయకత్వంతో కీలక సమావేశాలు జరిగాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిన్న ఖర్గే నివాసంలో తెలంగాణలో కులగణన, బీసీ రిజర్వేషన్లపై చర్చ జరిగింది.. భారత్ జోడో యాత్రలో అసమానతలు గమనించి కులగణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.. కేంద్రంలో అధికారంలోకి రాకపోయినా.. తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసిన కాంగ్రెస్ కుల గణన చేసింది అన్నారు. 56 ప్రశ్నలతో.. 150 ఇండ్లను ఒక బ్లాక్ గా చేసి, శాస్త్రీయ బద్దంగా కులగణన చేశాం.. సర్వేలో మూడున్నర కోట్ల ప్రజలు స్వచ్ఛందంగా తమ సమాచారం ఇచ్చారు.. బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును గవర్నర్ కు పంపించాం.. రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది.. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కాంగ్రెస్ ఆలోచిస్తుంది.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు- కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చాం.. తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి అద్భుతమైన సర్వేను సిద్ధం చేశారనీ అగ్రనాయకులు చెప్పారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.
ఇక, బీజేపీ అభ్యంతరాలు చెప్పాలనుకుంటే అసెంబ్లీలోనే లెవనెత్తాల్సింది.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంటే బీజేపీ నేతలు భయపడుతున్నారని



# ప్రధాని మోడీ విదేశీ పర్యటనల ఖర్చు రూ.350 కోట్లు

## వెల్లడించిన విదేశాంగ శాఖ



# నియోజకవర్గాల పునర్విభజన పిటిషన్

నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ పక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు.

జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ పక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ పక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని

పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్‌వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్ముకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# ప్రధాని మోడీ విదేశీ పర్యటనల ఖర్చు రూ.350 కోట్లు

న్యూఢిల్లీ,జూలై25(: ప్రధాని మోడీ విదేశీ పర్యటనల కోసం రూ.350 కోట్లు ఖర్చు చేసినట్లు- కేంద్రం ప్రకటించింది. 2021 నుండి 2025 మధ్య ప్రధాని పర్యటనల కోసం దేశ ఖజానా నుండి సుమారు రూ. 300 కోట్లు- వరకు ఖర్చు చేసినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో అమెరికా, ఫ్రాన్స్, మారిషస్, థాయిలాండ్, శ్రీలంక, సౌదీ అరేబియా పర్యటనకు ఖర్చు చేసిన రూ.67 కోట్లు కూడా ఇందులో ఉన్నాయి. టిఎంసి రాజ్యసభ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ ప్రశ్నలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ లిఖిత పూర్వక సమాధానమిచ్చింది. ఫిబ్రవరి 10 నుండి 13 మధ్య మోడీ ఫ్రాన్స్, అమెరికాలను సందర్శించారని, ఫ్రాన్స్ పర్యటనకు అత్యధికంగా 25 కోట్లు, అమెరికా పర్యటనకు రూ.16 కోట్లు ఖర్చు అయ్యాయని డేటా వెల్లడించింది. ఏప్రిల్ 3-6ల మధ్య థాయిలాండ్, శ్రీలంక పర్యటనలకు రూ.9 కోట్లకు పైగా ఖర్చయింది. థాయిలాండ్‌కు రూ.4 కోట్ల 92 లక్షలు, శ్రీలంకకు రూ.4 కోట్ల 46 లక్షలు). ఏప్రిల్ 22-23 మధ్య సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ పర్యటనకు రూ.15 కోట్ల 54 లక్షల 03వేల 792.47 ఖర్చయింది. మార్చి 11-12 మధ్య ప్రధాని మారిషస్‌కు, జులై 15-19 తేదీల మధ్య సైప్రస్, కెనడా , క్రొయేషియా మరియు ఘనాల్లో పర్యటించారు. జులై 2-9ల మధ్య ట్రినిడాడ్, టబాగో, అర్జెంటీ-నా, బ్రెజిల్ మరియు నమీబియాలను సందర్శించారు. కానీ ఈ బిల్లులు పూర్తికానందున ఖర్చుల వివరాలను వెల్లడించలేదు. 2024 లో, ఫిబ్రవరి 13-15 మధ్య ప్రధాని యుఎఇ, ఖతార్‌లను సందర్శించారు. ఆ సమయంలో దేశ ఖజానా 3 కోట్ల14 లక్షల30వేల 607 రూపాయలు ఖర్చు చేయగా, మార్చి 22-23 మధ్య భూటాన్ పర్యటనకు 4కోట్ల 50లక్షల27వేల 271రూపాయలు ఖర్చు చేసింది. జూన్ 13-14 మధ్య ఇటలీ పర్యటన కోసం రూ. 14కోట్ల 36లక్షల 55వేల 289 ఖర్చు చేసింది. జులై8-10 మధ్య ఆస్ట్రియా మరియు రష్యా పర్యటనల కోసం వరుసగా రూ. 4 కోట్లకు పైగా, రూ. 5 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024 ఆగస్టు 21-23 మధ్య జరిగిన రెండు పర్యటనల కోసం ఈ క్రింది ఖర్చు చేసినట్లు- విదేశాంగ శాఖ తెలిపింది. పోలాండ్ కు రూ.10 కోట్లకు పైగా, ఉక్రెయిన్‌కు రూ.2కోట్లకు పైగా ఖర్చు చేసింది.సెప్టెంబర్ 3-5 మధ్య బ్రూనై పర్యటనకు కేంద్రం రూ కోట్లకు పైగా ఖర్చు చేయగా సింగపూర్ పర్యటన కోసం రూ.7కోట్లకు పైగా ఖర్చు చేసింది. సెప్టెంబర్ 21-23 మధ్య అమెరికా పర్యటన కోసం కేంద్రం రూ.15కోట్ల 33లక్షల 76వేల 348 ఖర్చు చేసింది. అక్టోబర్ 10-11 మధ్య తేదీలలో లావో డిపిఆర్ పర్యటనకు రూ.3 కోట్లు- ఖర్చు చేసింది. అక్టోబర్ 22-23 తేదీలలో జరిగిన రష్యా పర్యటనకు రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024లో నవంబర్ 16-21 మధ్య నైజీరియా (రూ.4,46,09,640), బ్రెజిల్ (రూ.5,51,86,592) మరియు గయానాల్లో (రూ.5,45,91,495) ఖర్చయ్యాయి. డిసెంబర్ 22న కువైట్ పర్యటన కోసం రూ.2 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు- తెలిపింది. 2023లో మే 19 నుండి డిసెంబర్ 1 వరకు ప్రధాని మోడీ 11 దేశాలకు ఆరు సార్లు పర్యటించారు. ఖర్చులు జపాన్ (రూ.17,19,33,365), ఆస్ట్రేలియా (రూ.6,06,92,057), అమెరికా (రూ.22,89,68,509), ఫ్రాన్స్ (రూ.13,74,81,530, దక్షిణాఫ్రికా (రూ.6,11,37,355), యుఎఇకి రూ.4 కోట్ల 28 లక్షల 88వేల 197రూపాయలు ఖర్చైనట్లు- విదేశాంగశాఖ వెల్లడించింది.

# సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ

పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షలు ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అసవరమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటునన బీహార్ ఓటరల్ జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు.రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. చచ్చినట్లు అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరు తోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపిలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా

పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకో వాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలనే పార్లమెంటులో చర్చించడం లేదు. రాజకీయ పార్టీల ప్రాధాన్యాలు మారాలి. ప్రజల సమస్యలను ఎంచుకున ముందకు సాగితేనే మంచిది.

# శ్రావణమాసం ఆరంభం

## వ్రతాలు, నోములకు పెద్దపీట

తిరుమల,జూలై25: తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. శ్రావణ మాసం వర్ష ఋతువులో వస్తుంది.. కనుక విరివిగా వర్షాలు కురుస్తాయి. ఈ నెల హిందువుల లోగిళ్ళు ఆలయాలను తలపిస్తాయి. విష్ణువు, లక్ష్మీదేవులకు అత్యంత ఇష్టమైన మాసం శ్రావణ మాసం.. ఈ నెలలో మహిళలు వ్రతాలు, నోములు, పూజలను ఆచరిస్తారు. ఈ నెలలలో ఆచరించే పూజల వలన విశేష ఫలితాలు లభిస్తాయని పెద్దల చెబుతారు. పౌర్ణమి రోజున చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు.. కనుక ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం.. ఈ నక్షత్రం పేరుతొ ఏర్పడిన శ్రావణమాసం అని.. ఈ మాసంలో చేసే పూజలు అత్యంత ఫలప్రదమని పురాణాల కథనం. లక్ష్మీ ప్రదమైన మాసం.. శ్రావణ మాసం ఈ ఏడాది జూలై 25 వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యింది. శ్రావణ మాసం వచ్చిందంటే చాలు మహిళలు ఆనందిస్తారు. తొలిరోజే శుక్రవారంతో ప్రారంభం కావడం విశేషం. ఇకపోతే శ్రావణం ప్రధానంగా వ్రతాలు, నోములకు ప్రసిద్ది. మంగళవారం మంగళగౌరి వ్రతం.. ఈ మాసంలో మంగళవారం రోజున మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు. పార్వతి దేవికి మరొక పేరు గౌరీ దేవిని పూజిస్తారు. ముఖ్యంగా కొత్తగా పెళ్ళయిన వధువులు.. తప్పనిసరిగా ఈ వ్రతాన్ని చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలు నిండు ముత్తయిదువులుగా జీవిస్తారని ప్రతీతి. ఈ మాసంలో శ్రీ వరలక్ష్మి దేవిని పూజిస్తూ.. ప్రతి శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ముఖ్యంగా పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు వరలక్ష్మీవ్రతాన్ని ఆచరిస్తారు. ఈ రోజున వరలక్ష్మీ దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానమని నమ్మకం. అంతేకాదు ఈరోజున లక్ష్మీదేవిని పూజిస్తే

అష్టయిశ్వర్యాలైన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. లక్ష్మీదేవి అనుగ్రహంతో కుటుంబం సుఖ సంతోషాలతో నెలకొంటుందని విశ్వాసం. దీపావళి తర్వాత జరుపుకొనే నాగులచవితి లాగ.. కొన్ని ప్రాంతాల్లో నాగుల పంచమిని జరుపుకుంటారు. ఈ రోజున నాగులకు పూజలను నిర్వహిస్తారు. పుట్ట వద్దకు వెళ్ళి పాలు పోసి, నాగ దేవతను పూజిస్తారు. ఉపవాసం ఉంటారు. శ్రావణశుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి లేదా లలిత ఏకాదశి అంటారు. సంతానం లేనివారు వ్రతాన్ని ఆచరించడం శు భఫలితాను ఇస్తుంది. అంతేకాదు ఈరోజున గొడుగు దానమిస్తే విశేష ఫలితాన్ని

పొందవచ్చని పురాణాలు పేర్కొన్నాయి. శ్రావణ రాఖీపూర్ణిమ లేదా జంధ్యాల పౌర్ణమి రోజు తన సోదరిని మేలు కోరుతూ సోదరి.. సోదరుని చేతికి రాఖీ కట్టే పండుగే ఈ రాఖీ పూర్ణిమ. అన్నదమ్ములకు రాఖీ కట్టి, నుదుట బొట్టు పెట్టి అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరిని ఆశీర్వదించి కానుకలివ్వడం ఆనవాయితీ. దీనినే జంధ్యాల పౌర్ణమి అని కూడా అంటారు. యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్తది ధరించడం ఆచారం. అందుకనే ఈ పౌర్ణమిని జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. శ్రావణ పున్నమి రోజున శ్రీమహావిష్ణువు వేదాలను రక్షించడం కోసం హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. అందుకనే ఈరోజున కొన్ని ప్రాంతాల వారు హయగ్రీవ జయంతిగా జరుపుకుంటారు. అయన అనుగ్రహం కోసం పూజలు నిర్వహించి.. శనగలు, ఉలవలతో గుగ్గిళ్ళు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. తుంగభద్రానది తీరంలో మంత్రాలయంలో కొలువైన శ్రీ గురు రాఘవేంద్రస్వామి జయంతి వేడుకలను శ్రావణ కృష్ణ విదియరోజున ఘనంగా నిర్వహిస్తారు. దుష్టశిక్షణ.. శిష్టరక్షణ కోసం శ్రీ మహావిష్ణువు ఎత్తిన ఎనిమిదో అవతారమే శ్రీకృష్ణ అవతారం. శ్రీకృష్ణపరమాత్మ జన్మించిన రోజు శ్రీకృష్ణాష్టమి. ఈరోజుని కృష్ణాష్టమి గా దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. ఈరోజు ఉట్టికొట్టడం ఆచారం. ఈ మాసంలో బహుళ పక్షంలో వచ్చే ఏకాదశిని కామిక ఏకాదశి అని అంటారు. ఈరోజున నవనీతాన్ని (వెన్న) దానం చేయడం వలన ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని నమ్మకం. శ్రావణ మాసములో కృష్ణపక్ష అమావాస్యని పొలాల అమావాస్యగా పిలుస్తారు. సంతానం కోసం ఈరోజున మహిళలు ప్రత్యేక పూజను నిర్వహిస్తారు. ఈరోజున అమ్మవారిని పూజిస్తే.. పిల్లలు కలుగుతారని నమ్మకం.



# బెంగాల్ తీరం దాటిన వాయుగుండం

ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్,

పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, వికారాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, జనగాం, జయశంకర్, పెద్దపల్లి, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా రవీంద్రనగర్‌లో 7.5, కౌటాలలో 7.4, లోనవెల్లి 6.7 సెంటీ-మీటర్ల భారీ వర్షపాతం నమోదైంది.

# ఐదోరోజూ సాగని పార్లమెంట్

సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్ని-కై-న కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీ-సులను డిప్యూటీ-చైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ -యుకెల మధ్య టిఎస్ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీ-సులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది. వాయిదా అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడటానికి యత్నించారు. కానీ ప్రతిపక్ష ఎంపిల

నిరసనల మధ్య రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది.

# మామునూరు ఎయిర్‌పోర్టులో కదలిక

హైదరాబాద్,జూలై25(): వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రూ.205 కోట్లు- విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటికే భూములు కేటాయించలేదని ఆరోపణలు వచ్చాయి. మామునూరు వద్ద కొత్త బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు మార్చి నెలలో పచ్చజెండా ఊపారు. ఈ విమానాశ్రయానికి అన్ని అనుమతులు ఇస్తూ.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ నిర్మాణం ప్రారంభించడానికి వీలుగా సంబంధిత దస్త్రంపై సంతకం చేశారు. మరో 253 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇస్తే కొత్త విమానాశ్రయ నిర్మాణం మొదలుపెడతామని కేంద్రమంత్రి ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే భూసేకరణ కోసం ప్రభుత్వం తాజాగా నిధులు విడుదల చేసింది. దీంతో పనుల్లో వేగం పుంజుకోనుంది. భూములను ఇచ్చేందుకు స్థానికులు వెనకాడడం కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి

## తెలంగాణ కుల గణనతో హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస

ప్రతిపక్ష నాయకుడిగా బీజేపీ బీసీకి అవకాశం ఇవ్వలేదు.. బండి సంజయ్ ను తొలగించి.. కిషన్ రెడ్డి ప్రెసిడెంట్ అయ్యారు.. తెలంగాణలో కమలం పార్టీ గెలిచే అవకాశం లేదు.. బీఆర్ఎస్ తో కుమ్మక్కై రాష్ట్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.. ముస్లీంల రిజర్వేషన్లు గురించి బీజేపీ మాట్లాడుతుంది.. ముందు మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోముస్లీం రిజర్వేషన్లు తొలగించండి అని సవాల్ విసిరారు. బీజేపీ బీసీ రిజర్వేషన్లను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభమయ్యే రిజర్వేషన్లు.. చట్ట సభల వరకు పోతాయన్నారు. బీజేపీ బీసీలకు వ్యతిరేకం.. వారిపై తిరుగుబాటు- తప్పదు.. తెలంగాణలో బీజేపీ బ్రతకడానికి ఎంఐఎం జపం చేస్తుంది.. ఎంఐఎం, బీజేపీ జపం చేస్తుందని పొన్న ప్రభాకర్ విమర్శించారు.

# వ్యవసాయం అతిపెద్ద ఉత్పాదక రంగం

న్యూఢిల్లీ,జూలై27: స్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగ నిపుణులు ఇదే అభిప్రాయ పడుతున్నారు. నిరుద్యోగులు గ్రామాలకు తరలాలని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం

కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని నిపునుల హెచ్చరికలు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి.

# పేదవాడి ఎన్నో ఏళ్ల కల సాకారం అయింది

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**
**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు**
**కలెక్టర్ జితేష్ వి. పాటిల్**
**కొత్తగూడెం, పాల్వంచ మండలాల్లో ఘనంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం..**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 25 జూలై /అక్షరం న్యూస్ :**
కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను కొత్తగూడెం క్లబ్‌లో మరియు పాల్వంచ కనకదుర్గ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న పేదవారి కల నేడు సాకారమైంది. గత ప్రభుత్వ కాలంలో రేషన్ కార్డుల పంపిణీ ఆగిపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ చేపట్టింది అని తెలిపారు.ఇప్పటివరకు కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో మొత్తం 4,633 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయగా 7,962 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు జతపరచడం జరిగింది. కొత్తగూడెం మండలంలో ప్రత్యేకంగా 1,733 కొత్త కార్డులు మంజూరు కాగా, 2,188 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు చేర్చారు. ఇంకా దాదాపు 2,000 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, 600 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. పాల్వంచ మండల పరిధిలో నూతనంగా 1727 మరియు కుటుంబ సభ్యుల వివరాలు జతపరిచినవి 3584 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు.గతంలో దొడ్డు బియ్యంతో పేదలకు ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం నాణ్యతతో పాటు, వారి ఆకలిని తీర్చడమే కాక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది. ఈ తరహా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాం, అని శాసనసభ్యులు అన్నారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ..

కొత్తగూడెం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేశాం. తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, మంజూరు ప్రక్రియ చేపట్టాం. అలాగే, కుటుంబ సభ్యుల వివరాలను కూడా సమగ్రంగా నవీకరణ చేశాం,అని తెలిపారు.
ప్రభుత్వం పేదవారి కోసం సరఫరా చేస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకొని వారు ఆర్థికంగా ముందుకెళ్లాలని కోరుకుంటున్నాం. ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు మంజూరు కాకపోతే, వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని కలెక్టర్ వెల్లడించారు.అనంతరం శాసనసభ్యులకు కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**విద్యా బోధనలు ఏఐ టూల్స్ వాడకం పట్ల అవగాహన పెంచుకోవాలి**
**జిల్లాలో మెరుగైన విద్య అమలుపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 25 అక్షరం న్యూస్**
విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో మెరుగైన విద్య అమలుపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.మన జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ఉపాధ్యాయుల నుంచి సలహాలు సూచనలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రతి శుక్రవారం జిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపరిచేందుకు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను జిల్లా మరిది మేరకు తాము పరిష్కరిస్తామని, మిగిలిన సమస్యలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు కొంతమందికి ఆధార్ కార్డు లేదని ఉపాధ్యాయులు తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రతి మండలంలో స్పెషల్ క్యాంపెయిన్ చేపట్టి విద్యార్థులకు ఆధార్ కార్డు జారీ చేసేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ గుర్తు చేశారు. సీ గ్రేడ్ విద్యార్థుల కోసం ప్రత్యేక వర్క్ బుక్స్, స్పెషల్ టీచింగ్ ప్లాన్ తయారు చేయాలని, హై స్కూల్ లో ఇంగ్లీష్ చదవడం రాని పిల్లల కోసం ప్రతిరోజు గంట సేపు ప్రత్యేకంగా తరగతుల నిర్వహించి కనీస విద్యా ప్రమాణాలు నేర్పించాలి, అంగన్ వాడి కేంద్రాల పిల్లల ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని , ప్రాథమికోన్నత పాఠశాలలో కూడా ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ఏర్పాటు చేయాలి వంటి సలహాలను ఉపాధ్యాయులు అందించారు.ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్ మినహాయించి మిగిలిన నాన్ అకాడమిక్ పనులు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి ప్రమాణాలు పెంచేందుకు ఏఐ టూల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల సంబంధించి సంపూర్ణ వివరాలు యూ.ఐ.డి.సి పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు.ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సర్వే ప్రకారం 9వ తరగతి పిల్లలు మ్యాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టు లలో చాలా మంది వెనుకబడి ఉన్నారని , ఉన్నత పాఠశాలలో బోధన పద్ధతులు ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలంలో మిడ్ డే మీల్స్ యాప్ ద్వారా వివరాల నమోదు చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా అమలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మానవ సమాజ శ్రేయస్సు పర్యావరణ పరిరక్షణ లోనే ఉంది.

**జమాతే ఇస్లామి హింద్ జాతీయ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్.**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 25 జూలై /అక్షరం న్యూస్ : అభివృద్ధి సమాజ హితం కోసం కావాలి, అభివృద్ధి పేరుతో పర్యావరణానికి హాని కలిగించే రాదు అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.పవిత్ర శుక్రవారం సందర్భం గా ఈ రోజు మధ్యాహ్నం కొత్త గూడెం కార్పొరేషన్ 12 వ వార్డు లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని "మస్జిద్ ఎ అలి " ఆయన ప్రసంగిస్తూ, సమాజానికి హాని కలిగించకుండా జీవించడమే నిజమైన దైవ భక్తి అని అన్నారు. జీవకోటి మనుగడకు ఆధారమైన నీటిని కలుషితం చేయకుండా, పర్యావరణ పరిరక్షణకు మూలం అయిన చెట్లను పెంచాలని కోరారు.
1500 సంవత్సరాల క్రితం అవతరించిన ఖురాన్ లో సృష్టి కర్త సృష్టిని సమతుల్యం గా సృష్టించినాడని ఆ సమతుల్యత ను భంగం కలిగించ రాదని హెచ్చరించడం జరింగింది. భూమి మీద ఒక మొక్క నాటితే స్వర్గం లో దైవం మీకోసం ఒక మొక్క నాటుతాడని, నాటిన చెట్టు వల్ల పశుపక్ష్యాదులు, మనుషులు లబ్ది పొందినంత కాలం మీ ఖాతా లో పుణ్యాలు వ్రాయబడుతాయని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు యువత ఆరోగ్య కరమైన జీవితం కోసం మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మౌలానా, మస్జిద్ అధ్యక్షుడు జైనులాబుద్దీన్( బాబా), జావిద్, మస్తాన్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.



## బాబాయ్ ని గాయపరిచిన కేసులో అబ్బాయికి జైలు శిక్ష.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం లీగల్/ 25 జూలై/ అక్షరం న్యూస్ :**
బాబాయినిగా గాయపరిచిన అబ్బాయికి కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె . కిరణ్ కుమార్ శుక్రవారం జైలు శిక్ష విధించారు. 2022 ఫిబ్రవరి 21 న సాయంత్రం 5 గ%శీ%.కు పాల్వంచ మండలం పాండంగాపురం కు చెందిన మైనేని వెంకటేశ్వరరావు తన పొలంలో నీళు పెట్టుకొని ఉండగా తన పెద్దనాన్న కొడుకైన మైనేని ఉదయభాస్కర్ ప్రక్క పొలం వ్యక్తి అంతకు క్రితం వారసత్వ స్థలాల విషయంలో గొడవలు జరిగిన విషయం మనసులో పెట్టుకొని తాను ఒంటరిగా ఉన్న సమయం చూసి కర్ర తో మైనేని వెంకటేశ్వరరావు ను చంపాలని ఉద్దేశంతో , తలపై మూతిపై కాళ్లపై కొట్టినాడని తలకు బలమైన గాయాల అయ్యాయని , అన్నారప్పాడు కు చెందిన మైనేని వెంకటేశ్వరరావు కూతురు దుగ్గిని ఉష పాల్వంచ రూరల్ పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ కే. సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు .కోర్టులో 12 మంది సాక్షుల విచారణ, ఇరుపక్షాల వాదన అనంతరము మైనేని ఉదయ భాస్కర్ కు ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు ?1000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు నిర్వహించగా కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్.ఐ.జి ప్రవీణ్ కుమార్ కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ (కోర్టు డ్యూటీ ఆఫీసర్ ) పి.సి. సిగా వెంకటేశు లు సహకరించారు




## మాజీ బీఎస్పీ నేత కొవ్వూరి రాజయ్య మృతి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
బహుజన సమాజ్ పార్టీ మాజి రాష్ట్ర కార్యదర్శి కొవ్వూరి రాజయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న ఆయన కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించారు. ఆయన స్వగ్రామం రామగిరి మండలం బేగంపేట గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. సింగరేణి ఓసీపీ 2 లో ఫిట్టర్ గా పనిచేసిన రాజయ్య బహుజన్ సమాజ్ పార్టీలో కొనసాగుతూ రాష్ట్ర నాయకుడిగా ఎదిగారు. దళిత నేతగా మాల మహానాడు నాయకుడిగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఆయన అందరికీ సుపరిచితుడు. ఆయన మరణం పట్ల కార్మిక నాయకులు గౌతమ్ శంకరయ్య దామోదర్ రావు వేగోళపు మల్లయ్య రాజ లింగయ్య తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## చెక్కు బౌన్స్ కేసులో క్రిమినల్ అప్పీలు కొట్టివేత

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం లీగల్/ 25 జూలై/ అక్షరం న్యూస్ :**
చెక్కు బౌన్స్ కేసులో క్రిమినల్ అప్పీలు ను కొట్టివేస్తూ కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం తీర్పు చెప్పారు. పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీకి చెందిన గంటిటి కృష్ణ వినాయక ఎంటర్ప్రైజెస్ తరపున పాల్వంచ కు చెందిన మిరియాల అలివేలు వద్ద ఐదు లక్షల రూపాయల రొక్కాము 2011 మార్చి 7న తీసుకొని డబ్బులు చెల్లించనందున, మిరియాల అలివేలు డిమాండ్ చేస్తుండగా 2013 అక్టోబర్ 3 న కృష్ణ తన ఖాతా నుండి రూ. 7 లక్షల రూపాయలకు చెక్కు ఇచ్చాడని అట్టి చెక్కును మిరియాల అలివేలు తన బ్యాంకు ఖాతాలో వేసుకొనగా బౌన్స్ కాగా,లాయర్ నోటీసు ఇచ్చినప్పటికిని పైకం చెల్లించనందున కోర్టులో చెక్కు బౌన్స్ కేసు దాఖలు చేసినారు. చెక్ బౌన్స్ కేసు విచారణ అనంతరము అప్పటి రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం నీలిమ 2021 ఆగస్టు 31న తీర్పు చెబుతూ గంట్రేటి కృష్ణ 14 లక్షల రూపాయలు చెల్లించాలని ఒక సంవత్సరం కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. అట్టి తీర్పు పై గంట్రేటి కృష్ణ కొత్తగూడెం జిల్లా కోర్టులో అప్పీల్ దాఖలు చేసుకొనగా అట్టి అప్పీల్ పై ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం కింద కోర్టు తీర్పును ఖరారు చేస్తూ ఇట్టి అప్పీల్ ను కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. మిరియాల అలివేలు తరఫున లక్కినేని సత్యనారాయణ బృందం వాదించారు.

## భగవతి యూత్ ఆధ్వర్యంలో ఈనెల 27న మల్కాపూర్ లో మెగా వైద్య శిబిరం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని ఎన్టిపిసి సమీపంలోని మల్కాపూర్ గ్రామంలో శ్రీ భగవతి యువజన సంఘం ఆధ్వర్యంలో, ఈనెల 27న హైదరాబాద్‌లోని సన్‌రైజ్ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు.

ఈ శిబిరం జూలై 27, 2025 (ఆదివారం)
మల్కాపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయం ప్రాంగణంలో జరగనుంది. ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు శిబిరం కొనసాగుతుంది. ఇందులో అనేక విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు, సూచనలు అందించనున్నారు.
అందించే వైద్య సేవలు:

సామాన్య వైద్య సేవలు, సాధారణ శస్త్రచికిత్స
హృదయ సంబంధిత పరీక్షలు
ఎముకలు, సంకలిత భాగాల వైద్యం
నరాల సంబంధిత వైద్యంమధుమేహం, థైరాయిడ్మహిళల, ప్రసవ విభాగ సేవలు
చర్మ వ్యాధులు, ముక్కు, చెవి, గొంతుమూత్రపిండాలు, మూత్ర సంబంధిత సమస్యలు, కడుపు సంబంధిత సమస్యలు
పళ్ళ వైద్య సేవలు హృదయ విద్యుత్ పరీక్షలు (ఈసీజీ), రక్తపరీక్షలు, ఎక్స్-రే వంటి పరీక్షలుఈ వైద్య శిబిరంలో విద్యుత్ సంస్థల ఉద్యోగులు, ప్రభుత్వ సిబ్బంది, గ్రామస్థులు, వృద్ధులు, మహిళలు, పిల్లలు అన్నీ వర్గాల వారు పాల్గొనవచ్చు. సర్వ వైద్య సేవలు పూర్తిగా ఉచితం.
సమాచారం కోసం సంప్రదించవలసిన నెంబర్లు:
99495 13444, 99498 62248, 90328 91591, 99631 77333
సేవే మానవ ధర్మం %-% సమాజానికి అంకితమవుతున్న భగవతి యువజన సంఘం""మానవత్వమే మతం %-% సేవే మా లక్ష్యం!"
ఈ శిబిరం ద్వారా గ్రామ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో ఎంతో మేలు చేకూరుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మొక్కలను విరివిగా నాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలి.



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 25:**
పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను విరివిగా నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను అందరూ తీసుకోవాల్సిన అవసరం ఉందని స్టేషన్ఘన్పూర్ ఎక్సైజ్ ఎస్ఐ కె.నరేష్ అన్నారు. వనమహోత్సవం కార్య క్రమంలో భాగంగా మండలంలోని ఇబ్రహీంపూర్, మాదారం గ్రామాలలో ఎక్సైజ్ సిబ్బందితో పాటు కల్లు గీత కార్మికులు శుక్రవారం వివిధ రకాల మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది దస్తగిరి, సలీం, కల్లు గీత కార్మిక సంఘం అద్య కుడు బాల్నే సోమయ్య, బురుగు శంకరయ్య, ఉమ్మగోని శ్రీహరి, బాల్నే గట్టుమల్లు, ఉమ్మగోని నర్సయ్య, మల్లయ్య, బిక్షపతి, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఉమ్మగోని సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేడ్ పాఠశాల నిర్మాణం కొరకు 20 ఎకరాల భూ పత్రాలు అందజేత

**మద్నూర్ /జూలై 25 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
మద్నూర్ కెంద్రంలోని ఇంటిగ్రేడ్ పాఠశాల నిర్మాణం కొరకు 20 ఎకరాల భూమి యొక్క పత్రాలు అందించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దరస్వార్ సాయిలు తెలిపారు. శుక్రవారం రోజున తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ముజిబ్ 499 సర్వే లో 20 ఎకరాల భూమి పత్రాలు జిల్లా కార్య నిర్వాహక అధికారికి అందించడం జరిగింది. మండల కేంద్రంలో నూతన యాంగ్ ఇండియా ఇంటిగ్రేడ్ పాఠశాల ప్రారంభం అవుతే వెనుకబడిన జుక్కల్ నియోజక వర్గం ఈ పాఠశాలతో విద్యా హాబ్ గా మారడం జరుగుతుందని తెలిపారు. పేద పిల్లల యొక్క ఉజ్వల భవిష్యత్తు కు ఇంటిగ్రేడ్ పాఠశాల పునాది గా ఏర్పడటం జరుగుతుందని తెలిపారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు ప్రత్యక దృష్టితో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో ఉమ్మడి జిల్లాలో కేవలం ఇంటిగ్రేడ్ పాఠశాల మద్నూర్ కు మంజూరు చేయడం తో నియోజక వర్గం ప్రజలు ఎమ్మెల్యే కాంతారావు పని తిరుకు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. భూమి పత్రాలు అందజేసేటప్పుడు స్థానిక నాయకులు మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, సీనియర్ నాయకులు చౌలవార్ హన్మాండ్లు స్వామి, వాటనల్ వార్ రమేష్, మాదరావ్ పటేల్ (ఖరాగ్ ) తహసీల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**వర్షాకాలం దృష్టా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి**
**మహిళలకు అవగాహన కల్పించి**
**ప్రాథమిక ఆర్యోగ కేంద్రాల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు**
**నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం జూలై 25 (అక్షరం న్యూస్)**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ హెూమియో వైద్యశాల, తెలంగాణ వైద్య ప్రధాన పరిషత్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, యునాని వైద్యశాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, సి.హెచ్.ఓ, కంటి, దంత పరీక్షలు చేయు గది, ఎన్.సి.డి. క్లినిక్, మహిళ, పురుషుల ప్రత్యేక ఇన్ పేషంట్ వార్డ్ లను పరిశీలించారు. అసుపత్రిలో పేషంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో ఏ ఏ రకాల పరీక్షలు, రోజుకు ఎన్ని చేపడుతున్నవి, కేంద్రంలో చేస్తున్నవి, సాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపుతున్న వివరాలను స్వయంగా కంప్యూటర్ లో పరిశీలించారు. కిట్లు అందుబాటులో ఉన్న అత్యవసర పరీక్షలు కేంద్రంలోనే చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. జర్వం, ఏదైనా లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుకుండా, వాటిని తగ్గించేందుకు ఆశాలు, వైద్యులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా నేలకొండపల్లి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదువు పై దృష్టి పెడితే ఏదైనా సాధించవచ్చు..





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**మన జీవితం ఎలా వుండాలనేది మనపైనే ఆధారపడి ఉంటుంది**
**ఇంటర్ తో పాటు పోటీ పరీక్షలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ద పెట్టాలి**
**నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జూలై 25 (అక్షరం న్యూస్)**

మన జీవితం ఎలా ఉండాలనేది మన పైనే ఆధారపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. కళాశాల పరిసరాలను తిరిగి ప్రహరీగోడ నిర్మాణంతో పాటు విద్యార్థులకు కల్పించవలసిన సౌక్యరాలకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్, ఆధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదిలో జరుగుతున్న విద్యా బోధనను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ తాను ప్రభుత్వ విద్యనే అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించానని కలెక్టర్ హితబోధ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇంటర్ బోర్డు పరీక్షలతో పాటు విద్యార్థులు జేఈఈ, నీట్ వంటి ప్రవేశ పోటీ పరీక్షలకు కూడా సమాంతరంగా సన్నద్ధం కావాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నాం, మనం పోటీ పరీక్షలో రాణిస్తామో లేదో అనే అనుమానాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో మైండ్ నుంచి తీసివేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ సిలబస్ రెగ్యులర్ గా చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని, పోటీ పరీక్షల్లో రాణించడం వల్ల మంచి కళాశాలలో సీటు లభిస్తుందని, ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పోటీ పరీక్షలు రాయడం వల్ల తనకు బిట్స్ బిలానీ వంటి గొప్ప విద్యా సంస్థల్లో సీటు లభించిందని, అక్కడ చదివిన తర్వాత తన కెరీర్ చాలా అభివృద్ధి చెందిందని అన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వారం రోజులలో అందుబాటులో పెడతామని తెలిపారు.విద్యార్థులు తమ సమయం రీల్స్ చూస్తూ వృథా చేయకుండా, కాన్సెప్ట్ లను నేర్చుకోవడంలో శ్రద్ద పెట్టాలని, ఇంటర్నెట్ నుండి కూడా మనం విద్య నేర్చుకోవచ్చని అన్నారు. పట్టుదలతో విద్యార్థులు సమయాన్ని సానుకూలంగా వినియోగిస్తే గొప్ప విజయాలు సాధించగలుగుతారని, విద్యార్థులకు అవసరమైన సంపూర్ణ సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి అందిస్తామని అన్నారు. ఒత్తిడిని తట్టుకున్న తరువాతే వజ్రం తయారు అవుతుందని, అదే విధంగా మనకు కష్టం వచ్చినప్పుడు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడితే విజయం సాధ్యం అవుతుందని అన్నారు. జూనియర్ కళాశాల తరగతులను మిస్ కావద్దని కలెక్టర్ సూచించారు. మన జీవితంలో జరిగే ప్రతి విషయానికి మనదే బాధ్యత అవుతుందని అన్నారు. ఉపాధ్యాయుల బోధన, సూచనలు అనుసరించి బాగా చదువుకుంటే గొప్ప భవిష్యత్తు సొంతం అవుతుందని అన్నారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నేలకొండపల్లి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతంలో ఫీవర్ సర్వే నిర్వహణ**
**సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం జూలై 25 (అక్షరం న్యూస్)**

ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, శుక్రవారం సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు పారిశుద్ధ్య నిర్వహణ చాలా కీలకమని అన్నారు. మండలంలో వైద్య అధికారి, ఎంపిడిఓ, ఎంపిఓ సమన్వయంతో పని చేయాలని, క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు ఫీల్డ్ లెవల్ అందుబాటులో ఉండాలని అన్నారు.సీజనల్ వ్యాధులు లక్షణాలు గల వారికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, వ్యాధికి గురైన వారికి చికిత్స అందించడంతో పాటు ఆ ప్రాంతంలో ఫీవర్ సర్వే నిర్వహించాలని, ఆ ప్రాంతంలో 150 ఇండ్లకు అన్ని వైపులా ఫాగింగ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఆశా కార్యకర్త వద్ద 20 ఆర్.టి.జి. నిర్ధారణ కిట్లను అందించాలని, ఫీవర్ సర్వే సమయంలో లక్షణాలు గల వారికి క్షేత్ర స్థాయిలో పరీక్షలు నిర్వహించేలా చూడాలని అన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామాలలో ఎక్కడ గుంతలు, నీటి నిల్వ ఉన్నచోట్ల దోమలు వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో డెంగ్యూ పాజిటివ్ కేసు ప్రైవేట్ ఆస్పత్రిలో నమోదైన మనకు సమాచారం అందేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి ఔట్ పేషెంట్ లో నమోదయ్యే ఫీవర్ కేసులను ఈ.పి.హెచ్.ఎం.ఎస్. పోర్టల్ లో నమోదు చేయాలని, ఫీవర్ కేసులను ఏ.ఎన్.ఎం. లు ఫాలో అప్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతాలలో రెగ్యులర్ గా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. డెంగ్యూ నిర్ధారణ జరిగిన ప్రతి పేషంట్ కు అవసరమైన చికిత్స కట్టుదిట్టంగా అందించాలని అన్నారు. పి.హెచ్.సి వద్ద అవసరమైన మందులు, లిక్విడ్స్ అందుబాటులో పెట్టాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యనిర్వహణకు స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి రోజూ పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. రోడ్లపై నీరు నిల్వ ఉండే డ్రైనేజీలు, ఇతర గుంతలలో పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. రాబోయే 2 వారాల్లో ప్రతి గ్రామపంచాయతీ ఓహెచ్ఎస్ఆర్ దగ్గర పరీక్షలు నిర్వహించాలన్నారు. వాటర్ ట్యాంకర్ లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని, త్రాగునీటి క్లోరినేషన్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో కలుషిత త్రాగునీటి సంబంధిత సమస్యలు ఎక్కడా రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఉండే విద్యా సంస్థల్లో పారిశుధ్య నిర్వహణకు స్థానిక సంస్థలు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో రెగ్యులర్ హెల్త్ చెకప్ నిర్వహించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు అరికట్టడంలో ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, డీపీఓ ఆశాలత, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్,డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్లు,ఎంపీడీఓలు, వైద్య అధికారులు, ఎంపీఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులను ఆన్‌లైన్ లో నమోదు చేయాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం జూలై 25 (అక్షరం న్యూస్)**

భూ భారతి క్రింద భూ సమస్యల పరిష్కారానికి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్ కామేపల్లి, సింగరేణి మండలాల తహసీల్దార్ కార్యాలయాలను శుక్రవారం తనిఖీ చేసి, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్లైన్ పోర్టల్ లో నోటీసుల జారీ చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ నియమ నిబంధనల మేరకు దరఖాస్తులపై పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తులకు నోటీసులు జారీ, ఆన్లైన్ నమోదు ప్రక్రియ పై అదనపు కలెక్టర్, అధికారులకు సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కామేపల్లి, సింగరేణి మండల తహసీల్దార్లు సిహెచ్. సుధాకర్, ఏ. రమేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

**కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 25:**

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్య క్రుడు, మాజీ జెడ్పిటిసి, లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్ లో సుప్రజ హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంను కాంగ్రెస్ జిల్లా ఉపాద్యకుడు, మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్ చందర్ రెడ్డి శుక్రవారం ప్రారంబించారు. శిబిరంలో పలువురికి బీపీ, షుగర్, ఈసీజీ, చెవులు వినపడని వారికి ఉచిత వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో గొట్టం బాస్కర్ రెడ్డి, హయత్ అలీ. షబ్బీర్ మియా, గాజులపాటి మహేందర్, వీరోజి, సుప్రజ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామిని సన్మానించిన రామగుండం లయన్స్ క్లబ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ల ఆధ్వర్యంలో సీనియర్ లయన్స్ శుక్రవారం హైదరాబాద్ సోమాజిగూడ లోని రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి నివాసంలో కలుసుకొని ఆయనను అభినందించారు. తమ రామగుండం లయన్స్ క్లబ్ సభ్యులు రాష్ట్ర మంత్రిగా ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించారు. రామగుండం లయన్స్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలకు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలలో అభినందించారు. తప్పకుండా తమ సహకారం ఉంటుందని తెలియజేశారు. వివేక్ వెంకటస్వామి సన్మానించిన వారిలో మాజీ గవర్నర్లు సీనియర్ లయన్ తపాడియా మినేష్ నారాయణ టండన్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, సీనియర్ లయన్ రుమాపతిరావు వీరేశం బంక రామస్వామి రీజియన్ చైర్మన్ రాజేందర్ జోన్ చైర్మన్ మల్లికార్జున్ లయన్స్ రాజేశ్వరరావు కోలేటి శ్రీనివాస్ శరత్ బాబు గోవర్ధన్ గుండు రాజయ్య తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యార్థులకు నేర్పించాలి





**భద్రాచలం జూలై 25 (అక్షరం న్యూస్)**

గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలు తెలుగు, ఇంగ్లీషులో రాసే పదాలు తప్పులు లేకుండా సక్రమంగా రాసేలా చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని భాస్కర్ నగర్, రాజీవ్ నగర్ గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, ఉపాధ్యాయుడి పాత్ర నిర్వహించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల మరియు వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లలు అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లల యొక్క విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టంగా ఉండేలా ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని చాలా వరకు పిల్లలు అందులోని పదాలు, కూడికలు, తీసివేతలు ఇతర వస్తువుల యొక్క పేర్లు అర్థం చేసుకొని రాయగలుగుతున్నారని, అయినా ఇంగ్లీషులోని పదాలు అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలని, సంబంధిత ఎస్ సిఆర్ పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది గమనించాలని, పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని అన్నారు. అలాగే ఉద్దీపకం వర్క్ బుక్స్-2 వర్క్ బుక్ ప్రతి జిపిఎస్ పాఠశాలకు పంపిణీ చేసినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వారికి బోధించి పిల్లలందరూ చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇంగ్లీషు గణితం కు సంబంధించిన ఉద్దీపకం వరకు బుక్స్-2 లోని అంశాలు పిల్లల చేత రాయించాలని అన్నారు.

## ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం



**రాజన్న/ముస్తాబాద్/జులై-25(అక్షరం న్యూస్)** ముస్తాబాద్ మండల పరిధిలోని నామపూర్ ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మిగిలివున్న ఖాళీల భర్తీకి స్పాట్ అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ నరసింహ రాజు ఒక ప్రకటన తెలిపారు.ఖాళీలను స్పాట్ అడ్మిషన్స్ ద్వారా నింపడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పాఠశాల కార్యాలయంలో వీలైనంత త్వరగా సంప్రదించగలరని తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కేజీబీవీ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ కిరణ్మయి



**మద్నూర్ / జులై 25 (అక్షరం న్యూస్ - కామారెడ్డి (**
మద్నూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల మరియు హాస్టల్ ను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి శుక్రవారం అకస్మిక చేశారు. హాస్టల్ పరిసర ప్రాంతం, వంటగది, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా విధానం, ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యంశాన్ని అర్థ రహితంగా క్రమ శిక్షణతో పాఠాలు వినాలని కోరారు. మంచిగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని, కష్ట పడి చదువుతే భవిష్యత్తులో మంచి ఉపాధి దొర్కుతుందని తెలిపారు. హాస్టల్ బాగోగులు తెలుసుకున్నారు. సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాస్టల్ వార్డెన్ కు, విద్యార్థులకు తెలిపారు. వ్యక్తి గత శుభ్రత కూడా చాలా అవసరం అన్నారు.

# మహాత్మా మళ్ళీ వస్తావా.!

**సుల్తానాబాద్, అక్షరం న్యూస్. ప్రతినిధి, జులై 25., (మహమ్మద్ యూసుఫ్ అలీ)**



సర్వ హక్కులు, స్వాతంత్రం, స్వయం పాలన, సమానత్వం కోసం జరిగిన స్వాతంత్ర పోరాటంలో ఎన్నో బలిదానాలు చిత్రహింసలు,జైలు జీవితాలు,అనాదలైన ఎందరో పసికందులు,అత్యాచారాలకు గురైన ఎందరో తల్లులు, కూలిన కాపురాలు చెప్పుకుంటూ పోతే పేజీలకు పేజీలు రాసినా సరిపోనీ వ్యధలు, ఏ ఉద్దేశ్యం కోసం వేలాది బలిదానాలు జరిగాయో,ఏ ఉద్దేశ్యం కోసం స్వరాజ్య స్థాపన కోరుకున్నామో,ఏ ఉద్దేశ్యం కోసం మహనీయులు సంఘర్శించారో, ఈ 78 యేళ్ళ స్వయం పాలన చేస్తూ ఇంత వరకు ఏమి సాధించామో మనల్ని మనం ప్రశ్నించుకునే సమయం ఇది, తెల్లోడి అసమానత గురించి గళం ఎత్తిన మనం, అసమానతలు లేని సమాజ నిర్మాణం చేయగలిగామా? పెత్తందారీ తనాన్ని పెకిలించి సమాజం నుంచి విసిరి వేశామా.! స్వయం పాలనలో పారదర్శకత రాగలిగిందా, కనీసం మనకు సరిపడా చట్టాలు పారదర్శకంగా అమలవుతున్నాయా ? సవాలక్ష ప్రశ్నలు, కానీ ఒక్క జవాబు కూడ లేధు. ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడ అవినీతి రహితంగా లేక పోవడమే మనం సాధించిన ప్రగతి. విద్యావంతులై కూడ అవినీతి కు అండగా ఉంటున్నారంటే వ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో అర్థం అవుతుంది. వ్యవస్థ లొసుగులను అడ్డుగా చేసుకొని బ్యాంకులను లూటీ చేసి విదేశాల్లో జల్సా జీవితాలు గడుపుతున్న బడా బాబుల నుంచి రాజకీయ నాయకులు దోపిడి లో భాగంగా వాటా లు తీసుకోవడం ఒక వైపు జరుగుతుంటే, విద్యా,వైద్య సదుపాయాలు లేక మద్య తరగతి జీవితాలు మరో వైపు విల విల లాడుతున్నాయి. స్వయం పాలన అంటే ఎవరికి దొరికినంత వారు దోచుకోవడమే అన్నట్లుగా వ్యవస్థ మార్చబడింది. పేదోడి తిండి గింజల నుంచి సైనిక యుద్ధ విమానాలా వరకు జరుగుతున్నా లావాదేవీల్లో ఎన్ని లొసుగులో,ఎన్ని ముడుపులో ఎంత అవినీతి జరుగుతుందో ప్రతిరోజూ పత్రికలు ఘోసిస్తూనే ఉన్నాయి. ఇదే చట్ట సభల్లో పుచ్చలపల్లి సుందరయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య, గౌతు లచ్చన్నలు ప్రజా ప్రతినిధులకు నిర్వచనంగా నిలిచారు, వారు కొలువైన అవే చట్టసభలూ నేడు పైరవీలు, లంచాలతో నిండిపోయాయి. వ్యవస్థను రక్షించే నాలుగు స్థంబాల్లోనూ అవినీతి పునాదుల దాకా పాకింది, ప్రశ్నించే మేధావులు, జర్నలిస్టులను టార్గెట్ చేసి మరీ ఇబందులకు గురి చేయడం, ఎదురు తిరిగి ప్రశ్నించే వారు లేకుండా చేయడమే లక్ష్యంగా పరిస్తితులు ఏర్పడుతునాయి. రాజ్యాంగ హక్కులు, అధికారాలు, ఎంత వరకు అమలు లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేధు. ఓ మహా నాయకా మీరు రాసిన రాజ్యాంగం లోని హక్కులు కాల రాస్తున్నారని రాజ్యాంగ రచయిత విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పించే దీన స్తితి కు పరిస్తితులు దిగ జారుతున్నాయి. మన సామాజిక అభివృద్ధి ను ఊరవతలి పూరీ గుడిసెలు, కుల మతాల పేరిట జరుగుతున్న దాడులు,కుల పరంగా జరుగుతున్న వెలి వెతలు, సాక్షామిస్తున్నాయి. ఆర్థిక పరంగా చూస్తే వందల ఎకరాల దొరలు ఒక వైపు ఉంటే, మరో వైపు రెండు గధుల జాగా' కోసం జీవితాంతం సంఘర్షించే మరో వర్గం సమాజం లో సాక్ష్యంగా నిలుస్తున్నారు. అభివృద్ధి అంటే విద్య ను వైద్యాన్ని అమ్ముకోవడం కోసం వెలిసే ధనవంతుల భవంతులు కాధు, అభివృద్ధి అంటే బడా బాబులు కోసం వెలిసిన 5 నక్షత్రాల హోటళ్లు కాధు, అభివృద్ధి అంటే, కుల ఆధిపత్యం కాధు, అభివృద్ధి కు అసలు నిర్వచనం, సామాజిక, ఆర్థిక, సమానత్వం, వాస్తవం ఏంటంటే నాటి నుంచి నేటి వరకు సాగిన ఈ పాలనలో మనం ఇంకా వెనుక బడి ఉన్నాం. ఎంత కాలం ఉంటామో కూడా తెలియని స్థితిలో ఉన్నాం. చివరిగా అవినీతి , కుల, మత పక్షపాతం రాచపుండై సమాజాన్ని రోగగ్రస్థం చేస్తున్నాయి. అవినీతి లేని భారతాన్ని నిర్మించేందుకు పై వాడు మరో అవతారం లో వస్తాడా ? లేక్ మరో మహాత్ముడు మళ్ళీ జన్మిస్తాడా ? జవాబు లేని ప్రశ్న వేచి చూడాల్సిందే.

## పారదర్శకంగా ఉపాధి హామీ సామాజిక తనిఖీలు

### - డి ఆర్ డి ఓ శేషాద్రి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-25(అక్షరం న్యూస్)**





గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పారదర్శకంగా నిబంధనల ప్రకారం అమలు చేసేందుకే ఏటా సామాజిక తనిఖీ నిర్వహించి ప్రజావేదికలో సమీక్షిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల డి ఆర్ డి ఓ శేషాద్రి తెలిపారు శుక్రవారంరాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రం లో స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కు హాజరైయారు ఇందులో భాగంగా సామాజిక తనిఖీ బృందం గత వారం రోజులుగా గ్రామాల్లో తిరుగుతూ చేపట్టిన సామాజిక తనిఖీ వివరాలను ప్రజావేదికలో వెల్లడించారు.మండల మొత్తం లో 624పనులు గుర్తించగా రూ ఐదు కోట్ల 35 లక్షల 25 వేల 59 రూపాయలు ఖర్చు చేయగా.. కూలీలకు వేతనాలుగా నాలుగు కోట్ల 95 లక్షల 27 వేల ఒక వంద82 రూపాయలు ... సామాగ్రికి చెల్లుంపు 36 లక్షల 63843 రూపాయలు చెల్లించినట్లు అధికారులు తెలిపారు ఈ పనుల పై తనిఖీ నిర్వహించగా ఉపాధి హామీ సిబ్బంది పని ప్రదేశం లో కూలీల మాస్టర్ల పై సంబంధిత అధికారులు రోల్ కాల్ చేయక పోవడం, కొలతల్లో తేడాలు,మాస్టర్లో కూలి సంతకాలు, హాజరు లేకుండా వేతనాలచెల్లింపు, తప్పిదాలు, పని ప్రదేశం తేడాలు వంటి తప్పిదా లపై మండలం లోని 22గ్రామాలకు గాను పక్క దారి పట్టి నా వాటిని,... రికవరీ కి ఆదేశించినట్లు అధికారులు తెలిపారు ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ శేషాద్రి, జిల్లా విజిలెన్స్ అధికారి రామ రావు, అస్టెంట్ విజిలెన్స్ అధికారి అరుణ్, అంబుడ్స్ మాన్ రాకేష్, ఎంపీడీఓ లచ్చాలు, ఎస్ ఆర్ పి బాలు ఎస్ జె ఎం సాయి జ్ఞానేందర్. ఎపి ఓ ఆనంద్,పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇ.డి కోల్ మూమెంట్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జియంలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 25 అక్షరం న్యూస్:**
సింగరేణి సంస్థ నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్ ) గా పదవీ బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా రామగుండం రీజియన్ కు విచ్చేసిన బి.వెంకన్న జాదవ్, ఐ.ఆర్.టి.ఎస్ ను శుక్రవారం రామగుండం లోని ఇల్లందు అతిథిగృహం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలకు సంబంధించిన వివరాలను, అలాగే బొగ్గు ఉత్పత్తి, రవాణా సంబంధించిన వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం-1ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, రామగుండం రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్ డి.బైద్య తదితరులు పాల్గొన్నారు.

## లంచం డిమాండ్ చేసిన పారిశుద్ధ్య కార్మికులను విధుల నుంచి తోలగింపు

### .....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి జులై 25 అక్షరం న్యూస్**



లంచం డిమాండ్ చేసిన ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. (రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రి లో శుక్రవారం ఆకస్మిక తనిఖీ సమయంలో ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ ఏజేన్సీ ద్వారా పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న హనుమంతు, లావణ్య రోగుల నుంచి లంచం డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వని పేషెంట్ బెడ్ల వద్ద క్లీనింగ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు రోగుల ఫిర్యాదు ద్వారా తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ సిబ్బంది సర్వీసులను టెర్మినెట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య సిబ్బంది హనుమంతు, లావణ్య లను ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో అనుమతించడానికి వీలులేదని కలెక్టర్ గోదావరిఖని జనరల్ ఆసుపత్రి వైద్య సూపరింటెండెంట్ ను ఆదేశించారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య వసతులను పూర్తి ఉచితంగా అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంటే ఇటువంటి ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ పేద రోగులను ఇబ్బందులకు గురి చేస్తూ జిల్లా యంత్రాంగానికి అవమానకర పరిస్థితులు తీసుకువచ్చారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రోగుల దగ్గర నుంచి డబ్బులు డిమాండ్ చేసే సిబ్బంది ఇంకా ఎవరైనా ఉంటే గుర్తించి విధుల నుంచి తొలగించాలని లేనిపక్షంలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీ వర్గాలను హెచ్చరించారు.

## ఆసరా పింఛన్ కొరకై మహా గర్జన సన్నాహక సదస్సుకు తరలి రావాలి



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-25(అక్షరం న్యూస్)**
ఆసరా పింఛన్ కొరకై మహా గర్జన సన్నాహక సదస్సు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గార్డెన్ లో ఈనెల 27న ఆసరా హక్కుల సాధన పింఛన్ కొరకై మహా గర్జన సన్నాహక సదస్సుకు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ సిరిసిల్ల కు వస్తున్న సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, ఆసరా పింఛన్లు పొంది ప్రతి ఒక్కరు హాజరు కావాల్సిందిగా పుట్ట రవి మాదిగ పిలుపునిచ్చారు శుక్రవారం ముస్తాబాద్ మండల కేంద్రం లో సమావేశం నిర్వహించారు. అన్ని రకాల పెన్షన్ దారులు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు ఈ సమావేశం లో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి పుట్ట రవిమాదిగ వి హెచ్ పి ఎస్ సడిమేల శోభరాణి జిల్లా కన్వీనర్, గుండెలదేవరాములు చుంచుమల్లయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు ముక్క మల్లయ్య కొల్లూరు మహేష్ మెరుగు మల్లేష్ నల్ల బాలేశు బిక్షపతి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వైనాల రాజు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 25 అక్షరం న్యూస్:**
కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వైనాల రాజును నియమిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు శుక్రవారం జారీ అయ్యాయి. కమాన్ పూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షునిగా మంత్రి శ్రీధర్ బాబుకు నమ్మిన బంటుగా ఉంటూ గత ఎన్నికల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉండి తన వంతుగా ఎన్నికల లో అందరితో కలిసి శ్రీధర్ బాబుకు మెజార్టీ రావడానికి కారణమయ్యాడు. అలాగే వైస్ చైర్మన్ గా మద్దెల రాజయ్య, సభ్యులుగా గుమ్మడి వెంకన్న అబ్దుల్ రఫీక్ ,గుగులోతు ప్రవీణ్ కుమార్ ,పుల్లెల సతీష్, ఆ రెల్లి శ్రీనివాస్ ,దాసరి గట్టయ్య, ముసుగుల నరేందర్ రెడ్డి, జాగిరి సమ్మయ్య ,సిద్ధం మురళి, బి బుచ్చారావు, గుండ భాస్కర్, సురభి జగన్ మోహన్ రావు, ఇనగంటి భాస్కరరావు తోపాట జిల్లా మార్కెటింగ్ అధికారి ,మంథని వ్యవసాయ ఏడి, కమాన్ పూర్ గ్రామ ప్రత్యేక అధికారి లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా వైనాల రాజు చైర్మన్ గా నియమితులు కావడంతో కమాన్ పూర్ మండల కాంగ్రెస్లో సంబరాలు చేసుకుంటున్నారు.

## విద్యార్థులకు పుస్తక పఠనం అలవాటు చేయాలి



**జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)జూలై 25:**
విద్యార్థులకు పుస్తక పఠనం అలవాటు చేయాలని ఏఎంవో శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలోని 50 శాతం మంది ఉపాధ్యాయులతో శుక్రవారం నిర్వహించిన మొదటి కాంప్లెక్స్ సమావేశానికి కాంప్లెక్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.ఉపేంద్రం అధ్యక్షతవహిం చారు సమావేశానికి జీసీడీవో గౌసియా బేగం, ఏఎంవో శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఒకటి. రెండు తరగతుల పిల్లలకు రాయడంలో కన్న చదవడంలో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, రెండు నుండి ఐదవ తరగతి విద్యార్థులకు చదవడానికి టెక్స్ట్ బ పాటు లైబ్రర్ బుక్స్ ఎక్కువగా ఉపయోగించుకునేటట్లు ఉపాధ్యాయులు చూడాలని సూచించారు. విద్యార్థులు స లభతరంగా నేర్చుకునేటట్లు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థిగా వ్యవహరిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల సమయాన్ని వినియోగించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రఘునందన్ రెడ్డి, ఆనంద్ కుమార్. సిఆర్పి కనకయ్య ఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులకు దరఖాస్తులు




**మద్నూర్ /జులై 25 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ కెంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోదించుటకు అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ అశోక్ పేపర్ ప్రకటన ద్వారా తెలిపారు. మద్నూర్ డిగ్రీ కళాశాలలో ఖాళీ పోస్టులు ఈ విధంగా ఉన్నాయి. 1) తెలుగు, 2) ఇంగ్లిష్, 3) కామర్స్, 4) బోటాని, 5) జువాలాజీ, 6) కేమిస్ట్రీ, 7) మ్యాథ్స్, 8) ఫిజిక్స్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈ నెల జులై తేది 28 నా మధ్యాహ్నం వరకు బిచ్కుంద కెంద్రంలోని డిగ్రీ కళాశాలలో అభ్యర్థులు స్వయంగా వచ్చి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పీజీ లో 55 శాతం ఉండి, నెట్, సెట్, పి.హెచ్.డి ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. జూలై 29 నాడు మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు కామారెడ్డి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు.

# గంజాయి కేసులో ఇద్దరు నిందుతుల అరెస్ట్, రిమాండ్ కి తరలింపు

**109 గ్రాముల గంజాయి,రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం.**
**అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవు.**
**వివరాలు వెల్లడించిన సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి.**



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జులై-25(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయి విక్రయాలు జరిపే ఇద్దరు వ్యక్తులను ముస్తాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.సిరిసిల్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో ముస్తాబాద్ ఎస్సై గణేష్ తో కలిసి సీఐ మొగిలి నిందితుల వివరాలు వెల్లడించారు ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సూర అజయ్, సూర ప్రదీప్ అనే ఇద్దరు గంజాయి కీ అలవాటు పడి ఎక్కువ ధర ల కు అమ్ముతు వాటితో జల్సాలు చేస్తుండే వారని.గూడెం గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం దగ్గర ఒక ఇద్దరు వ్యక్తులు నిషేధిత గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్ ఆధ్వర్యంలో అక్కడికి వెళ్లగా అనుమానాస్పదంగా కనిపిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారి వద్ద 109గ్రాముల నిషేధిత గంజాయిని, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని సి.ఐ మొగిలి తెలిపారు.అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.యువత డ్రగ్స్ భారినపడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు ,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు.జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.

# పరిసరాలలో నిలిచి ఉన్న నీరును తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోండి..





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మల్కాపూర్ లోని ఫీకల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ( ఎఫ్ ఎస్ టి పి ) కు తాము సేకరించిన వ్యర్ధాలను తరలించిన సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలకు ఒక ట్రిప్ కు రూ 200/- నగదు ప్రోత్సాహక%శీ% అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాంట్ కు తరలించకుండా బయట ఎక్కడ పడవేసినా సదరు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహన నిర్వహకులపై చర్యలు తీసుకోవడం జరుగుతు%శీ%దని తెలిపారు . కావున మలవ్యర్ధాలను రీ సైకిలింగ్ చేయడానికై ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ పూర్తి స్థాయిలో పని చేయడానికి సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహన నిర్వాహకులు సహకరించాలని కోరారు. పరిసరాలలో నిలువ ఉన్న నీటిని తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ప్రజలకు అవగాహన కల్పించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం డివిజన్ లలో డ్రై డే %-% ఫ్రై డే నిర్వహించి గోళాల్లో , పాత టైర్లలో , కొబ్బరి చిప్పలలొ నిలువ ఉన్న నీటిని తొలగించారు. ఈ సంధర్భంగా వెంకట్రావ్ పల్లి లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిలువ ఉన్న నీటిలో దోమల లార్వా పెరగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. దోమ కాటు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్థానిక పల్లె దవాఖాన సందర్శించి జ్వర పీడితుల వివరాలను సేకరించారు . జ్వర పీడితులు నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి తో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు . కాగా వంద రోజుల ప్రణాళికలో భాగంగా పలు డివిజన్ లలో పిచ్చి చెట్లు , పొదలు తొలగించారు. నిలువ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. ఫాగింగ్ చేశారు . ప్రజా మరుగు దొడ్లు పరిశుభ్రం చేశారు. టైల్ ఎండ్ ప్రాంతాల్లో త్రాగు నీటికి క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. గోదావరి ఖని బస్ స్టాండ్ ఏరియా పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కిరణ్ , మెప్మా సి ఓ ఊర్మిళ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ . ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , వార్డు అధికారులు ,ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# రత్నపూర్ పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 25 అక్షరం న్యూస్ :**

రామగిరి మండలం రత్నపూర్ గ్రామ పద్మశాలి సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షునిగా కట్టెకోల సంపత్ కుమార్, ఉపాధ్యక్షుడిగా బాధరాపు రాజయ్య, కోశాధికారిగా కట్టెకోల మల్లేష్ లను ఎన్నుకోవడం జరిగింది. నూతన ఎన్నుకున్న బాడీ రెండు సంవత్సర కాలపరిమితి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టెకోల శేఖర్, సుంక రాజయ్య, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తి సంఘాల పేరుతో బ్యాంక్‌లో రుణాలు

## ...హన్మంతునిపేటలో విఓఏ నిర్వాకం -నిబంధనలకు విరుద్ధంగా వివోఏ రెండు ఉద్యోగాలు
## ...పై అధికారుల అండదండలతో ఇష్టా రాజ్యం -ఆకస్మిక మరణం తర్వాత వెలుగులోకి..
## ...ఫిర్యాదు చేసిన విచారణపై ఉన్నతాధికారుల తత్సారం



**దొమ్మటి రాజేష్, అక్షరం ప్రతినిధి, పెద్దపల్లి:**

మహిళ సాధికారత, సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నా, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, కింది స్థాయి ఉద్యోగుల అవినీతి, అక్రమాల కారణంగా అవి మహిళలకు అందని ద్రాక్ష పండే అవుతుంది. వడ్డీ రాయితీపై మహిళ సంఘాలకు బ్యాంక్ల ద్వారా రుణాలు ఇవ్వడం ద్వారా వారిలో స్వయం ఉపాధి పెంపొందించి, ఆర్థిక పరిపుష్టత సాధించాలన్న ప్రభుత్వ లక్ష్యం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది వారి ధరి చేరనివ్వడం లేదు.పెద్దపల్లి మండలం హన్మంతునిపేట గ్రామంలో మహిళ సంఘాల పేరుతో వివో ఏ (విలేజి ఆర్గనైజర్ అసిస్టెంట్) ఖలీం పెద్ద మొత్తంలో లక్షల రూపాయలు బ్యాంక్ రుణాలు ఇప్పించి తన సొంతానికి వాడుకోవడం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. వివో పరిధిలో అన్ని స్వశక్తి సంఘాల నిర్వహణ కోసం నియమించబడిన వీవోఏ సంఘ సభ్యుల అమాయకత్వాన్ని, వారి అవసరాలను ఆసరగా చేసుకొని వారికి తెలియకుండా వారిపేరుతో బ్యాంక్ రుణాలు తీసుకున్నాడనే ఆరోపణలు వినవస్తున్నాయి. అయితే వీవోఏ ఖలీమ్ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో ప్రస్తుతం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో ఈ అంశం హన్మంతునిపేటలో చర్చనీయాంశమైంది.ఇటీవల హన్మంతునిపేట గ్రామానికి చెందిన డ్వాక్ర స్వశక్తి సంఘం సభ్యురాలు అయినా శిలువేరూ సౌందర్య తన ప్రమేయం లేకుండానే 2,40,000 గ్రామంలోనీ ఇండియన్ బ్యాంక్ ద్వారా, తన ఖాతాలో జమ చేసి, వాటిని తెలివిగా స్త్రీనిది లోన్ అకౌంట్ కు వివోఏ ఖలీం ట్రాన్స్ఫర్ చేయించినట్టు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారికి ఫిర్యాదు చేశారు. ఇది మచ్చుకి ఒక్కటే అయినా, ఇలాంటివి గ్రామంలో చాలా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఈ ఆంశంపై విచారణను సంబంధిత ఉన్నత అధికారులు జాప్యం చేస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి.





**హన్మంతునిపేటలో విఓఏ.... మైనార్టీ హాస్టల్లో వాచ్మెన్... ఒక్కడే రెండు ఉద్యోగాలు...**

జీవో నెంబర్ 58 ప్రకారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (సెర్ఫ్) లో పని చేసే వారు రెండు ప్రభుత్వ ఉద్యోగాలు చేయరాదు. అనే నిబంధన ఉన్నప్పటికీ హనుమంతునిపేట వివోఏ గా పని చేస్తున్నా కలీం రెండు సంవత్సరాలుగా రామగుండంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో నైట్ వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ విషయం తెలిసినా, కూడా ఆయనను వివో ఏ పదవి నుంచి సంబంధిత అధికారులు తొలగించలేదు. ఇందు కోసం పై అధికారులకు మచ్చిక చేసుకోవడానికి దావతులు, తైలాలు ఇచ్చేవాడని ప్రచారం జరుగుతుంది.పై అధికారులు అండదండలు ఉండటంతో గ్రామంలో సంఘాలపై అజమాయిషీ పెరిగి పోయి, ఇష్ట రాజ్యంగా వ్యవహరించే వాడని అంటున్నారు. ఈ నేపథ్యంలో మహిళ సంఘాల లీడర్ల అమాయకత్వం, అవసరాలను ఆసరగా చేసుకొని, వారికి మాయ మాటలు చెప్పి, కొంతమందికి తెలిసి, మరి కొంత మందికి తెలియకుండా సంఘాల పేరుతో బ్యాంకులో రుణాలు తీసుకున్నట్టు తెలుస్తోంది.అయితే ఇందులో నిత్యం పర్యవేక్షించే మండల స్థాయి సిబ్బందికి ప్రమేయం ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది. వీరి సహకారంతోనే లక్షల్లో తీసుకున్న రుణం డబ్బులు గోదావరిని పారిశ్రామిక ప్రాంతంలో ఫైనాన్స్ చేసినట్టు ఆరోపణలు వినవస్తున్నాయి.

ఇన్సూరెన్స్ డబ్బులు వస్తే సెటిల్ చేస్తామంటే అందరూ గప్.. చుప్..హన్మంతునిపేట గ్రామంలో స్వశక్తి సంఘాల పేరుతో వివో ఏ తీసుకున్న బ్యాంకు రుణాలు లక్షల్లో ఉన్నట్టు తెలుస్తోంది. బ్రతికున్నంత కాలం ఈ విషయం బయటకు రాకుండా ఉన్నా, ప్రస్తుతం చనిపోయిన తర్వాత వెలుగులోకి వచ్చింది. దీనితో చాలా మంది సభ్యులు బ్యాంక్ కు వెళ్ళి చూస్తే తెలిసి, తెలియక వారి పేరుతో లక్షల్లో రుణాలు ఉన్నట్లు తెలిసింది సుమారు 18 లక్షల వరక లెక్క తేలినట్టు సమాచారం.

సభ్యులందరూ ఏకమై కలీం తల్లి, భార్య వద్దకు వెళ్లి అడుగుతే రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కలీంకు ఇన్సూరెన్స్ డబ్బులు వచ్చిన తర్వాత అందరికి సెటిల్ చేస్తామని చెప్పడంతో అందరూ ప్రస్తుతానికి గప్ చుప్ గా ఉన్నారు.



**ఆడిట్ చేస్తే, అన్ని వెలుగులోకి....**

హన్మంతునిపేట గ్రామంలో స్వశక్తి సంఘాల రుణాలు, లావాదేవిలపై ఆడిట్ చేస్తే అన్నీ విషయాలు వెలుగులోకి వస్తాయని పలువురు పేర్కొంటున్నారు. సెర్ఫ్ అధికారులతో కాకుండా సహకార సంఘాల అధికారులతో ఆడిట్ చేయిస్తే ఇందులో ఎంతమందికి ప్రమేయం ఉన్నదన్నది స్పష్టంగా తెలుస్తుందని పలువురు కోరుతున్నారు. వివో, స్వశక్తి సంఘాల సమావేశాలు సకాలంలో నిర్వహించ పోవడం, వాటికి మండల స్థాయి అధికారులు హాజరు కాకపోవడం, ఆర్థిక లావాదేవీల పై సమావేశంలో చర్చించకపోవడం వంటి సెర్ఫ్ సిబ్బంది నిర్లక్ష్యంతో, సకాలంలో ఆడిట్ చేయడంలో అలసత్వం వహించడం వల్లనే ఇలాంటి పరస్థితి దాపురించిందని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నా ప్రమేయం లేకుండానే నా ఖాతాలోకి డబ్బులు... డ్వాక్ర గ్రూపు సభ్యురాలు శిలువేరు సౌందర్య**

తనకు తెలియకుండానే తన ఖాతాలో డబ్బులు జమ అయ్యాయని, వివో ఏ కలీం ఓచర్ రాసుకుని నా వద్దకు వచ్చి, వేరే ఖాతాలోకి ట్రాన్స్ఫర్ చేయించాడని హన్మంతునిపేట డ్వాక్రా గ్రూపు సభ్యురాలు శిలువేరి సౌందర్య తెలిపారు. ఖలీం మరణం తర్వాత బ్యాంకుకు వెళ్ళి తెలుసుకుంటే సిసిఎల్ లోన్ నుండి మా సంఘానికి 2లక్షల 40 వేల రూపాయలు మంజురు కాగా, ఆ డబ్బులు నా ఖాతాలో జమ చేసి, నాతో వాటిని శ్రీనిధి ఖాతాకు ట్రాన్స్ఫర్ చేయించాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ లోనుకు తనకు, తన సంఘానికి ఏలాంటి సంబంధం లేదని ఇటీవల డి ఆర్ డి ఓ కు ఫిర్యాదు చేశారు.

హన్మంతునిపేట సభ్యుల బ్యాంక్ రుణాలపై విచారణ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కాళిందిని

పెద్దపల్లి మండలం హన్మంతునిపేట గ్రామంలో స్వశక్తి సంఘాల బ్యాంక్ రుణాలపై సమగ్ర విచారణ చేపట్టనున్నట్టు జిల్లా రామీణాభివృద్ధి సంస్థ అధికారి కాళిందిని 'అక్షరం ప్రతినిధి" కి తెలిపారు. స్వశక్తి సంఘాల సభ్యుల పేరుతో ఏలాంటి అవినీతి, అక్రమాలు జరిగినా సహించేది లేదన్నారు. అవసరమైతే ఆడిట్ అధికారులతో ఆడిట్ చేయించి నిజాలను వెలికి తీస్తామన్నారు. ఈ విషయంలో ఎవరి ప్రమేయం ఉన్నా వదిలిపెట్టేది లేదని, గ్రూపు సభ్యులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ డి ఆర్ డి ఓ భరోసా ఇచ్చారు.




# రేషన్ కార్డు స్లిప్‌లు పంపిణి చేసిన పార్టీ నాయకులు



**మద్నూర్ /జులై 25 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ మండలంలోని ఆయా గ్రామాలలో నూతన రేషన్ కార్డు స్లిప్ లు లబ్దిదారులకు అందించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరస్వార్ సాయిలు తెలిపారు. శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని పెద్ద శక్కర్గ, చిన్న శక్కర్గ, హండే కెలుర్, గోజెగావ్, తడి హిప్పరగా గ్రామాలలో నూతన రేషన్ కార్డులు మంజూరైనా స్లిప్ లు ఆయా గ్రామ పంచాయతీ సెక్రెటరీల ఆధ్వర్యంలో అందించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నూతన రేషన్ కార్డులు మంజూరైన సందర్బంగా లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ యొక్క రుణాన్ని జీవితంలో ఎప్పటికి కూడా మర్వం అనీ తెలిపారు. రేషన్ కార్డులు మంజూరు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావుకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. మీర్జాపూర్ ఆంజనేయులు స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద, బడుగు, బాలహిన వర్గాల అభివృద్ధి సంక్షేమం కొరకు పాటు పడే పార్టీ అనీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలకు మహర్ధషా ఏర్పడటం జరుగుతుందని తెలిపారు. గ్రామ గ్రామాన వెళ్లి లబ్దిదారులకు రేషన్ స్లిప్ లు అందించడం తో నూతన రేషన్ కార్డులు అందుకున్న కుటుంబాలు సంతోష వ్యక్త పర్చడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరస్వార్ సాయిలు, మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, సీనియర్ నాయకుడు చౌలవార్ హన్మాండ్లు స్వామి, వాటనల్ వార్ రమేష్ మాజీ ఎంపీటీసీ ప్రజ్ఞకుమార్, మెనూర్ మాజీ సర్పంచ్ విట్టల్ గురుజీ, కొండవార్ గంగన్నా, బండి వార్ గోపి, షిండే, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హజ్రత్ తాజుద్దీన్ బాబా మందిరంలో ఉరుసు పండుగ వేడుకలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఈరోజు స్థానిక సప్తగిరి కాలనీలోని హజ్రత్ తాజుద్దీన్ బాబా మందిరంలో పవిత్రమైన హజ్రత్ తజుద్దీన్ బాబా దర్గా భక్తుల విశ్వాసానికి చిరునామాగా నిలుస్తోంది. కోరికలు తీర్చే దేవునిగా ఆయనపై భక్తులు అపారమైన భక్తిని ఉంచుతారు. ఎన్నో సాక్షాత్కారాలు, నెరవేరిన మొక్కులు ఈ దర్గాను మరింత పవిత్రతతో నింపాయి. శాంతి, నమ్మకం, మరియు ఆదరణకు నిలయమైన ఈ స్థలం ఉరూస్, ఇతర పండుగ సందర్భాల్లో వేలాదిమంది భక్తులతో కిటకిటలాడుతుంది. ఈ దర్గా భక్తి మార్గంలో ఉన్నవారికి ఆశాకిరణంగా నిలుస్తూ, అనేక ఆధ్యాత్మిక అనుభూతులను ప్రసాదిస్తుంది.అటువంటి మహాత్ముల పుణ్యక్షేత్రంలో ఇటీవల అన్నదాన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సేవా కార్యక్రమం భక్తుల మనసులను హత్తుకుంది.ఈ పుణ్యకార్యాన్ని చాంద్ పాషా -పటాన్ జాభీర్ మరియు వారి కుటుంబ సభ్యులు భక్తి పూర్వకంగా నిర్వహించడం విశేషం వారి సేవా మనోభావం అందరి హృదయాలను హరిస్తూ, భక్తులలో ఆనందాన్ని నింపింది.

# గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయాలి...





## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి .రాహుల్..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /బూర్గంపాడు మండలం /సారపాక. అక్షరం న్యూస్/ జులై 25:** గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలు తెలుగు, ఇంగ్లీషులో రాసే పదాలు తప్పులు లేకుండా సక్రమంగా రాసేలా చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం నాడు బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని భాస్కర్ నగర్, రాజీవ్ నగర్ గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, ఉపాధ్యాయుడి పాత్ర నిర్వహించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల మరియు వారి యొక్క తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లలు అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లల యొక్క విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టంగా ఉండేలా ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని చాలా వరకు పిల్లలు అందులోని పదాలు, కూడికలు, తీసివేతలు ఇతర వస్తువుల యొక్క పేర్లు అర్థం చేసుకొని రాయగలుగుతున్నారని, అయినా ఇంగ్లీషులోని పదాలు అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలని, సంబంధిత ఎస్ సి ఆర్ పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది గమనించాలని, పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని అన్నారు. అలాగే ఉద్దీపకం వర్క్ బుక్స్-2 వర్క్ బుక్ ప్రతి జిపిఎస్ పాఠశాలకు పంపిణీ చేసినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వారికి బోధించి పిల్లలందరూ చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇంగ్లీషు గణితం కు సంబంధించిన ఉద్దీపకం వరకు బుక్స్-2 లోని అంశాలు పిల్లల చేత రాయించాలని అన్నారు. భాగ్యనగర్ జిపిఎస్ పాఠశాలలో 50 మంది పిల్లలు ఉన్న అక్కడ పనిచేస్తున్న టీచర్ రాజ్యలక్ష్మి ఎంతో క్రమశిక్షణగా పిల్లలకు ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలు అర్థమయ్యే రీతిలో బోధించి పిల్లలు వర్క్ బుక్ లోని అంశాలు తప్పులు లేకుండా బోర్డుపై రాసి వాటి అర్థాలు అనర్గళంగా చెప్పడంతో టీచర్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి శ్రీదేవి మరియు ఉపాధ్యాయునిలు మంగమ్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ శుక్రవారం తొలిరోజు రాగినేడు నాగలింగేశ్వర ఆలయంలో భక్తుల కిటకిట



**పెద్దపల్లి రూరల్ జూలై 25 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలోని పురాతన శ్రీ నాగలింగేశ్వర దేవాలయం శ్రావణ శుక్రవారం తొలిరోజు భక్తులతో కిటకిటలాడింది. పవిత్రమైన శ్రావణ మాసం ప్రారంభం కావడంతో, శుక్రవారం ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయం వద్ద భక్తుల క్యూలైన్లు దర్శనమిచ్చాయి. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మార్మోగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. తాగునీరు, ప్రసాద వితరణ వంటి సౌకర్యాలు కల్పించారు. శ్రావణ మాసం మొత్తం ఆలయంలో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ పురోహితులు రాజేశ్వర శర్మ తెలిపారు. ఈ నెల రోజుల పాటు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# అందుబాటులో 185 మెట్రిక్ టన్నుల యూరియా

## – మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ – డీసీఎంఎస్ షాప్ లా తనిఖీ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 25 అక్షరం న్యూస్:**

రామగిరి మండలంలో 185 మెరిట్ టన్నుల 4100 బస్తాల యూరియా అందుబాటులో ఉందని రామగిరి మండలం వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం రామగిరి మండలంలో అరస్క (అగ్రోస్ రైతు సేవ కేంద్రం), డీసీఎంఎస్ షాపులను మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తనిఖీ చేశారు. రామగిరి మండలంలో అందుబాటులో 185 మెట్రిక్ టన్నుల యూరియా అనగా 4100 బస్తాలు ఉన్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఉన్న వర్షాల వల్ల మొక్క యూరియాను తీసుకునే వీలు లేదు కాబట్టి రైతు సోదరులు జాగ్రత్తగా యూరియాను చూసి వాడాలని తెలిపారు. వర్షాలు తగ్గిన తర్వాత నానో యూరియా ద్రావణాన్ని 500మల్/లీటర్ ద్రావణాన్ని ఆకులపై పిచికారి చేసినట్లయితే నానో యూరియా 50 నానోమీటర్ల మైక్రాన్ కంటే తక్కువ ఉండడం ద్వారా పత్ర రంధ్రాల ద్వార చొచ్చుకపోయి వేగవంతంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు .తద్వారా మొక్క ఎదుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు అదేవిధంగా 19-19-19, పాలిఫిడి వంటి ద్రావణాలను పిచికారి చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించేందుకు అని తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరిచే బాధ్యత ఉపాధ్యాయులదే

## తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 25/అక్షరం న్యూస్ :**

-విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరిచే బాధ్యత ఉపాధ్యాయులదని తాళ్లపూస పల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. శుక్రవారం తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ నందు కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా గురువారం ఖమ్మంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన పద్ధతులు మెరుగ్గా ఉండాలని, పాఠశాల గోడలపై అవసరమైన చార్టులు అమర్చాలని,కిచెన్ షెడ్,కిచెన్ గార్డెన్,టాయిలెట్స్,వాటర్ టాప్స్ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యుడైస్,ఎఫ్ఆర్ఎస్,అపార్,అడ్మిషన్స్ వివరాలు 100 శాతం అప్డేట్ చేయాలని, ఎండిఎం, స్టాక్,అటెండెన్స్,అడ్మిషన్ రిజిస్టర్లు అప్డేట్ చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యా యులు,ఉపాధ్యాయులు టీచర్స్ డైరీ మెయింటైన్ చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు అంకిత భావం,వృత్తి నిబద్ధతతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని,చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ఆర్పీలు వట్నాల సత్యనారాయణ,రామారావు పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణ గురించి ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సమావేశంలో రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు,స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరి గోపాల శ్రీధర్,బేరువాడ, అన్నారం ప్రాథమి కోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్ధన్ రెడ్డి,బత్తుల శ్రీధర్, సీఆర్పీ నేరెళ్ల పద్మ తోపాటు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఏసీపీని పరామర్శించిన ఓదెల మండల నాయకులు

**ఓదెల/పెద్దపల్లి జూలై 24 (అక్షరం న్యూస్)**



ఏ సి పి గజ్జి కృష్ణ యాదవ్ తండ్రి గజ్జి ఐలయ్య ఇటీవల మృతి చెందడంతో 8 రోజు సందర్భంగా ఓదెల మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ కొలనూర్ మాజీ సర్పంచ్ సామ శంకర్ కొమిర మాజీ ఎంపిటిసి ఐ రెడ్డి కిషన్ రెడ్డి మరియు కన్నబోయిన ఓదెలు యాదవ్ సాతూరి రాజేశం కొమరయ్య గజ్జి రమేష్ జంగమధు మాకోటి లక్ష్మయ్య లు ఏసిపి గజకృష్ణ ఇంటికి పోయి పరామర్శించి ఐలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఐలయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు

# ఇందిరమ్మ ఇండ్లకు వెయ్యి రూపాయలకే ఇసుక ట్రిప్పు సరఫరా చేయాలి తాసిల్దార్



**ఓదెల/ పెద్దపల్లి జూలై 24(అక్షరం న్యూస్)**

ట్రాక్టర్ యజమానులు ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుక సరఫరా చేయాలని తాసిల్దార్ దిరాజ్ కుమార్ ఆదేశించారు ఈ సందర్భంగా శుక్రవారం ఓదెల మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలో ఉన్న ట్రాక్టర్ యజమానులతో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ దిరాజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుక సరఫరా చేయాలని ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే చట్ట ప్రకారం ట్రాక్టర్ యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఒక ట్రాక్టర్ ట్రిప్పు 1000 రూపాయలకే సరఫరా చేయాలని తెలిపారు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ రేటు తీసుకుంటే యజమానులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో. తాసిల్దార్ తో పాటు ఎంపీడీవో జీ తిరుపతి ఎంపీ ఓ షబ్బీర్ భాష ఎస్సై దికొండ రమేష్ మరియు మండలంలో ఉన్న ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు

# 48 వారాల పాటు దేశీయ శిక్షణ పూర్తి చేసుకున్న ఇన్ పుట్ డీలర్లకు సర్టిఫికెట్లు పంపిణీ

## -చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 25 అక్షరం న్యూస్**

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో 48 వారాల పాటు దేశీయ శిక్షణ పూర్తి చేసుకున్న ఇన్ పుట్ డీలర్లకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. 2023-24 సంవత్సరానికి గాను దేశీ శిక్షణ కార్యక్రమంలో ఒక్కో బ్యాచ్ లో 40 మల్లీ చొప్పున రెండు బ్యాచ్ లలో 80 మంది ఇన్ పుట్ డీలర్లకు మార్చి 15, 2024న శిక్షణ ప్రారంభమైందని అన్నారు. 48 వారాలపాటు అందించిన శిక్షణ కార్యక్రమంలో ఇన్ పుట్ డీలర్లకు 40 వారాల పాటు తరగతి గదిలో థియరీ నేర్పించడం, 8 వారాల పాటు క్షేత్ర స్థాయి సందర్శనలు కోర్సులో భాగంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఫైనల్ పరీక్ష మార్కుల ఆధారంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నేడు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఇన్ పుట్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## – పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్




**పెద్దపల్లి టౌన్ జూలై 25 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక – ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంలో భాగంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మరియు కమిషనర్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు మెప్మా సిబ్బంది ఆశా వర్కర్లతో ప్రతి వార్డులో ఇంటి యజమానులకు అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ గత మూడు రోజుల నుండి ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పెద్దపల్లి పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంట్లో పాత టైర్లు డబ్బులు కొబ్బరి బొండాలు కులర్ డబ్బుల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అని తెలిపారు నీరు నిల్వ ఉన్నట్లయితే అందులో వర్షపునీరు నిల్వవుండి నీటిపై దోమలు గుడ్లు పెట్టి దోమలు అభివృద్ధి చెందుతాయని అట్టి దోమల వల్ల మలేరియా డెంగ్యూ వంటి విషజ్వరాలు సోకి మరణాలు సంభవిస్తాయని అన్నారు అన్ని వార్డులో వార్డ్ ఆఫీసర్ ఆర్పీ ఏఎన్ఎం ఆశ వర్కర్ అంగన్వాడి కార్యకర్తలతో సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందుకు వార్డు ప్రజలు సహకరించాలని అన్నారు కూరగాయల మార్కెట్ యజమానులు మీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే మటన్ చికెన్ విక్రయించే వ్యాపారులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు ఇంట్లో నుంచి వెళ్లే చెత్తను రోడ్లపై మురికాలువల్లో వేయకుండా తడి పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందచేయాలని అన్నారు. వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ మరియు ఆశా వర్కర్లు మెప్మా ఆర్పీలు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 25/అక్షరం న్యూస్ :-**



నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా నాయకులు, తాళ్లపూసపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు నరేటి కొమురయ్య అన్నారు. మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో శుక్రవారం రేషన్‌కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేశారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ సహకారంతో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు లబ్ధిదారులకు అందజేయడమే తమ లక్ష్యమన్నారు. ఇప్పటికే గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని,నిర్మాణం జరుగుతుందన్నారు. అందరికీ మొదటి విడత బిల్లులు సైతం పడ్డాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాచర్ల రాములు, రేషన్ డీలర్ గొర్రె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (దోస్తు) ప్రత్యేక విడత ప్రవేశాలు

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 25/అక్షరం న్యూస్ :**



-కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ సర్వీసెస్ (దోస్త్) ప్రత్యేక ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా డి రాజు తెలిపారు. ఈనెల 25 నుండి 31వరకు కళాశాల లో రిజిస్ట్రేషన్ చేసుకుని బిఎ,బికామ్,బీఎస్సీ,కోర్సులలో ప్రవేశం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. వివరాలకు ఈ 7780701 084, 7995911680 నంబర్లను సంప్రదించాలని తెపిపారు.

# ఎలక్ట్రానిక్స్, ఈవీలకు తిప్పలు



## రేర్ ఎర్త్ మెటల్స్ ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడమే కారణం
## దిగుమతులు నిలిచిపోవడంతో భారత పారిశ్రామిక వర్గాల్లో ఆందోళన
## మయన్మార్ నుంచి ముడి ఖనిజాలు దిగుమతి చేసుకునేందుకు అవకాశం

దేశీయ ఆటోమొబైల్, ఈవీ (ఎలక్ట్రిక్ వాహనాలు), క్లీన్ ఎనర్జీ తదితర రంగాలు తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. రేర్ ఎర్త్ మెటల్స్ (అరుదైన లోహాల) ఉత్పత్తుల ఎగుమతిపై చైనా ఆంక్షలు విధించడమే ఇందుకు కారణం. రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీలో అగ్రగామిగా ఉన్న చైనా మార్కెట్‌లో తన గుత్తాధిపత్యాన్ని కొనసాగిస్తుండటంతో దేశీయ పరిశ్రమలకు మరో ప్రత్యామ్నాయం కనిపించడంలేదు. స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, రక్షణ సామగ్రి, విండ్ టర్బైన్ల తయారీతోపాటు విస్తృతశ్రేణి హైటెక్, క్లీన్ ఎనర్జీ తదితర రంగాలకు రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులు ఎంతో కీలకం. ఈ లోహాల తయారీకి ఉపయోగించే ఖనిజాల మైనింగ్, ప్రాసెసింగ్, సరఫరాలో అగ్రగామిగా ఉన్న చైనా.. ప్రపంచ మార్కెట్‌లో దాదాపు 90% వాటా కలిగి ఉన్నది. గత కొన్నేండ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా విద్యుత్తు వాహనాల వాడకం, గ్రీన్ ఎనర్జీ తయారీ అధికమవడంతో రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులకు గిరాకీ విపరీతంగా పెరిగింది. దీంతో ప్రపంచమంతా తమపైనే ఆధారపడుతున్నదని తెలుసుకున్న చైనా ఇటీవల ఆ ఉత్పత్తుల ఎగుమతిపై ఆంక్షలు విధించింది. ఫలితంగా ప్రపంచమంతటా ఈవీ, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. అయితే, రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల్లో చైనా గుత్తాధిపత్యాన్ని తగ్గించేందుకు అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా తదితర దేశాలు తమ ప్రాంతాల్లో సొంతంగా అరుదైన ఖనిజాల మైనింగ్‌ను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాయి.

నిరుడు 700 టన్నుల దిగుమతులు.. రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల కోసం మన దేశంలోని పరిశ్రమలు పూర్తిగా చైనా పైనే ఆధారపడుతున్నాయి. 2024-25లో సుమారు 30 మిలియన్ డాలర్ల విలువైన 700 టన్నుల ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నట్టు పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. ముఖ్యంగా దేశీయ ఈవీ, గ్రీన్ ఎనర్జీ, కన్స్యూమర్ గూడ్స్ తదితర పరిశ్రమలకు ఏటేటా చైనా నుంచి దిగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. కానీ, పెట్రో ఉత్పత్తుల మాదిరిగా రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులకు ప్రపంచంలో మరో ప్రత్యామ్నాయం లేకపోవడం, దీన్ని అదునుగా చేసుకుని చైనా ఒక్కసారిగా ఆంక్షలు అమల్లోకి తేవడంతో దేశీయ పరిశ్రమలు విలవిల్లాడుతున్నాయి.

ఆ ఉత్పత్తులను మనమూ తయారు చేయగలం.. రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులను తయారుచేసే సామర్థ్యం తమకు ఉన్నదని ప్రభుత్వ రంగంలోని ఐఆర్ఈఎల్‌తోపాటు మిడ్‌వెస్ట్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, ఎంటెల్లస్ ఇండస్ట్రీస్ తదితర సంస్థలు ఇప్పటికే భారీ పరిశ్రమల శాఖకు తెలియజేశాయి. కాగా, కేంద్ర ప్రభుత్వం ఓవైపు దేశీయంగా రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీపై దృష్టి పెడుతూనే మరోవైపు వాటి ఎగుమతులపై ఆంక్షలు సడలించేలా చైనాను ఒప్పించేందుకు దౌత్యపరంగా కృషిచేస్తున్నట్టు పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి.

మయన్మార్ నుంచి చైనాకు ముడి ఖనిజాలు.. రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీ కోసం చైనా ఎక్కువగా మయన్మార్ నుంచి ముడి ఖనిజాలను దిగుమతి చేసుకుంటున్నది. అలా 2023లో 42 వేల మెట్రిక్ టన్నుల ముడిసరుకును దిగుమతి చేసుకున్నట్టు సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన సెంట్రల్ మినరల్స్ సెక్యూరిటీ ప్రోగ్రామ్ వర్గాలు చెప్తున్నాయి. ఇదే విధంగా మనం కూడా మయన్మార్ నుంచి రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీకి అవసరమైన ముడి ఖనిజాలను దిగుమతి చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆ వర్గాలు కోరుతున్నాయి

# బిజినెస్




## చివర్లో అమ్మకాల ఒత్తిడి.. ఈరోజు టాప్ స్టాక్స్ ఇవే..


అమెరికా-భారత్ మధ్య ట్రేడ్ డీల్ కుదరవచ్చు అనే అంచనాలతో సూచీలు రోజంతా లాభాల్లో కదలాడాయి. అయితే మధ్యాహ్నం తర్వాత అమ్మకాల ఒత్తిడి ఎదురుకావడంతో లాభాలను కోల్పోయి నష్టాలతో రోజును ముగించాయి. ఉదయం భారీ లాభాల్లో కదలాడిన సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతోనే రోజును ముగించాయి.

రోజంతా లాభాల్లో కొనసాగిన సూచీలు చివర్లో అమ్మకాల ఒత్తడిని ఎదర్కొన్నాయి. చివరకు నష్టాలతో రోజును ముగించాయి. అమెరికా-భారత్ మధ్య ట్రేడ్ డీల్ కుదరవచ్చు అనే అంచనాలతో సూచీలు రోజంతా లాభాల్లో కదలాడాయి. అయితే మధ్యాహ్నం తర్వాత అమ్మకాల ఒత్తిడి ఎదురుకావడంతో లాభాలను కోల్పోయి నష్టాలతో రోజును ముగించాయి. ఉదయం భారీ లాభాల్లో కదలాడిన సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతోనే రోజును ముగించాయి.

బుధవారం ముగింపు (83, 409)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 140 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ మధ్యాహ్నం వరకు లాభాల్లో కదలాడింది. ఒక దశలో 450 పాయింట్లకు పైగా లాభపడి 83, 850 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు వెల్లువెత్తాయి. దీంతో ఇంట్రాడే గరిష్టం నుంచి 700 పాయింట్లకు పైగా కోల్పోయి 83, 186 వద్ద కనిష్టానికి చేరింది. చివరకు సెన్సెక్స్ 170 పాయింట్ల నష్టంతో 83, 239 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే నడించింది. చివరకు 48 పాయింట్ల నష్టంతో 25, 405 వద్ద రోజును ముగించింది. సెన్సెక్స్‌లో బాష్, బ్లూస్టార్, 360 వాన్ వ్యామ్, ఆయిల్ ఇండియా, ఛంబల్ ఫెర్టిలైజర్స్ షేర్లు లాభాలు ఆర్జించాయి. నైకా, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, పీఎన్‌బీ, ఐసీఐసీఐ ప్రుడెన్సియల్, వేదాంత షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 16 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 207 పాయింట్లు నష్టపోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.31గా ఉంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం





## శనగపప్పు హల్వా తయారీ విధానం

శనగపప్పు హల్వా తయారీకి కావలసిన పదార్థాలు

శనగపప్పు: ఒక కప్పు, పాలు: రెండున్నర కప్పులు, నెయ్యి: అర కప్పు, చక్కెర: ముప్పావు కప్పు, కోవా: పావు కప్పు, యాలకుల పొడి: ఒక టీస్పూన్, తరిగిన బాదం పప్పు: పావు కప్పు.

శనగపప్పు హల్వా తయారీ విధానం

శనగపప్పును బాగా కడిగి రెండు గంటలపాటు నానబెట్టాలి. స్టవ్‌మీద కుక్కర్ పెట్టి.. నానబెట్టిన శనగపప్పు, పాలు పోసి మూతపెట్టి నాలుగు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. ప్రెషర్ పోయాక శనగపప్పును మెత్తగా మెదపాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి పావు కప్పు నెయ్యి వేయాలి. వేడయ్యాక శనగపప్పు మిశ్రమం జోడించి సన్నని మంటపై కలుపుతూ వేయించాలి. ప్రతి ఐదు నిమిషాలకు రెండు టీస్పూన్ల నెయ్యి వేస్తూ బాగా వేయించాలి. నెయ్యి పైకి తేలేలా వేగిన మిశ్రమంలో కోవా, చక్కెర, యాలకుల పొడి వేసి దగ్గర పడేవరకు ఉడికించాలి. చివరగా తరిగిన బాదం చిలకరించి దించుకుంటే శనగపప్పు హల్వా సిద్ధం.

## ముల్లంగి పచ్చడి ముల్లంగి

ముల్లంగి పచ్చడి ముల్లంగి: ఒకటి, నూనె: పావు కప్పు, ధనియాలు: ఒక టేబుల్ స్పూన్, జీలకర్ర: ఒక టీస్పూన్, పోపుగింజలు (ఆవాలు, జీలకర్ర, మినుప పప్పు, శనగ పప్పు): రెండు టీస్పూన్లు, ఎండు మిరపకాయలు: పది, వెల్లుల్లి రెబ్బలు: ఐదు, కరివేపాకు: ఒక రెబ్బ, ఉల్లిగడ్డ: ఒకటి (చిన్నది), పసుపు: ఒక టీస్పూన్, చింతపండు గుజ్జు: ఒక టేబుల్ స్పూన్, ఉప్పు: తగినంత.

ముల్లంగి పచ్చడి

కావలసిన పదార్థాలు.. ముల్లంగి : ఒకటి, నూనె: పావు కప్పు, ధనియాలు: ఒక టేబుల్ స్పూన్, జీలకర్ర: ఒక టీస్పూన్, పోపుగింజలు (ఆవాలు, జీలకర్ర, మినుప పప్పు, శనగ పప్పు): రెండు టీస్పూన్లు, ఎండు మిరపకాయలు: పది, వెల్లుల్లి రెబ్బలు: ఐదు, కరివేపాకు: ఒక రెబ్బ, ఉల్లిగడ్డ: ఒకటి (చిన్నది), పసుపు: ఒక టీస్పూన్, చింతపండు గుజ్జు: ఒక టేబుల్ స్పూన్, ఉప్పు: తగినంత.

తయారీ విధానం..ముందుగా ముల్లంగి తొక్కతీసి చిన్నచిన్న ముక్కలుగా తరగాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి రెండు టేబుల్ స్పూన్ల నూనెవేసి వేడయ్యాక ధనియాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలు, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ ముక్కలు వేసి రెండు నిమిషాలు సన్నని మంటపై వేయించి తీయాలి. అదే పాన్‌లో మరో టేబుల్ స్పూన్ నూనెవేసి ముల్లంగి ముక్కలు వేసి సన్నని మంటపై వాసనపోయేలా వేగాక.. అర టీస్పూన్ పసుపు వేసి కలిపి దించేయాలి. ముందుగా వేయించుకున్న మిరపకాయల మిశ్రమం, తగినంత ఉప్పు, చింతపండు గుజ్జు మెత్తగా గ్రైండ్ చేశాక.. ముల్లంగి ముక్కలు కూడా వేసి మరోసారి గ్రైండ్ చేయాలి. దీనికి పోపు పెడితే.. ముల్లంగి పచ్చడి సిద్ధం.

## మామిడిపొడి దోస పచ్చడి

కావలసిన పదార్థాలు

దోసకాయలు: మీడియం సైజువి రెండు

మామిడి పొడి: టేబుల్ స్పూను

పచ్చి మిరపకాయలు: నాలుగు

ఆవాలు, మెంతులు: అరటీస్పూను చొప్పున

పచ్చిశనగపప్పు, మినప్పప్పు: స్పూను చొప్పున

నూనె: రెండు టేబుల్ స్పూన్లు

ఇంగువ: కొద్దిగా, కొత్తిమీర: నాలుగు రెబ్బలు

పసుపు: చిటికెడు , ఉప్పు: తగినంత



తయారీ విధానం:

ముందుగా దోసకాయల్ని కడిగి, చెక్కుతీసుకొని, చిన్నచిన్న ముక్కలుగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు బాణట్లో కొంచెం నూనె వేసి అందులో పచ్చిశనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, మెంతులు వేసి వేయించాలి. అందులోనే పచ్చిమిరపకాయలు, ఇంగువ కూడా జోడించి తీసి పక్కకు పెట్టుకోవాలి. కాస్త చల్లారాక వీటిని మిక్సీలో వేసి కచ్చాపచ్చాగా పట్టి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు మూకుట్లో కొద్దిగా నూనె వేసి కాగాక, దోసకాయ ముక్కలు వేసి మూతబెట్టి కాసేపు మగ్గనివ్వాలి. దోసకాయలతో పాటే కొద్దిగా కొద్దిగా మామిడి కాయ పొడిని కూడా వేసి కాస్త మగ్గనివ్వాలి. తర్వాత ఇందులోనే ఇందాక మిక్సీ పట్టి పెట్టికున్న మిశ్రమంతో పాటు, సన్నగా తరిగిన కొత్తిమీర, ఉప్పు, కొద్దిగా పసుపు కూడా వేసుకుని బాగా కలుపుకొంటే పుల్లపుల్లగా నోరూరించే మామిడిపొడి దోస పచ్చడి రెడీ. ఆవిర్లు కక్కే అన్నంతో నెయ్యికి జోడీగా దీన్ని రుచిచూసేయండి మరి! (ఇందులోని పొడి కోసం.. మామిడి కాయను చెక్కు తీసి సన్నగా తురిమి బాగా ఎండబెట్టాలి. దాన్ని మిక్సీలో వేసి ఒక్క పట్టు పట్టి మళ్లీ ఎండబెట్టుకోవాలి. మరీ మెత్తటి పొడిగా కాకుండా కాస్త బరకగా ఉండేలాగా దీన్ని పట్టుకోవాలి. ఇది చింతపండు బదులుగా పచ్చళ్లు, పులిహోరల్లాంటి వివిధ వంటకాల్లో వాడుకోవచ్చు.)

## ఓదెలలో కుబేర చిత్రంలోని నా కొడుకా కవర్ సాంగ్ చిత్రీకరణ



ఓదెల/ పెద్దపల్లి జూలై 24(అక్షరం న్యూస్)

తిరుమల ప్రొడక్షన్స్ శ్రీరాముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో కుబేర సినిమా నా కొడుకా కవర్ సాంగ్ కు క్లాప్ కొట్టి పాట చిత్రీకరణ ప్రారంభించినా మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ అలాగే ఓదెల ప్రధాన కూడలి శ్రీమన్నారాయణ దుకాణం ముందు పాట చిత్రీకరణ పాటలో నటుడు కడవేర్గుల రమేష్ అమాయక బిచ్చగాడిగా నడుస్తున్నాడు రమేష్ .శ్రీరాముల శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ మూడు నిమిషాల ఈ పాటకు చివర గా కరీంనగర్లో డంపింగ్ యార్డ్ , చెత్త కుప్పలో షూటింగ్ చేస్తున్నామని తెలిపారు. ఈ చిత్రీకరణలో డి ఓ పి తోట శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చందా గోపీ నియామకం





మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 25/అక్షరం న్యూస్ :-వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి కన్వెన్షన్ హాల్ లో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించిన మున్నూరు కాపుల ఆత్మగౌరవ తొలి కార్యచరణ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం మున్నుకాపు సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన చందా గోపిని మున్నూరుకాపు సంఘం రెండవసారి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం,నియామక పత్రం అందచేసారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా చందా గోపి మాట్లాడుతూ తనను ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్,మానుకోట జిల్లా అధ్య క్షుడు నీలం శ్రీనివాస్,జిల్లా ముఖ్య సలహాదారు తుంపిళ్ల శ్రీనివాస్,జిల్లా ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మున్నూరు కాపు అభివృద్ధికి కృషి చేస్తానని తనను ఎన్నుకుని కులానికి మరింత సేవ చేసే అవకాశం కల్పించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని వివరించారు.

## పట్టపగలే బాలుడు అపరాణకు యత్నం!

**చేయూతని అందజేసిన హుస్నాబాద్ పోలీసులు.**



హుస్నాబాద్/సిద్దిపేట జులై 25(అక్షరం న్యూస్)


సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ కాంప్లెక్స్ లో చిన్న బాబుతో బిక్షాటన చేస్తూ తిరుగుతున్న ఓ మహిళను 500 రూపాయలు ఇచ్చి ఆమె బాబును ఇవ్వాలని గుర్తు తెలియని వ్యక్తులు బెదిరించడం చర్చనీయాంశంగా మారింది. గుర్తు తెలియని వ్యక్తుల బెదిరింపుతో ఆ మహిళ తన చిన్న బాబుతో ఏడ్చుకుంటూ బస్ స్టాండ్ కు చేరుకోగా గమనించిన ప్రయాణికులు బస్ స్టాండ్ సెక్యూరిటీ వెంకటేష్ కు, సిబ్బందికి సమాచారం అందించారు. వారు మహిళా చెప్పిన విషయాలను తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించగా బస్ స్టాండ్ చేరుకున్న బ్లూ కోటు సిబ్బంది కుమార్, సంపత్ మహిళను తరిగొప్పుల గ్రామానికి చెందిన కోమలగా గుర్తించారు. వెంటనే మహిళను, ఆమె చిన్న బాబును హుస్నాబాద్ బస్ స్టాండ్ లో వయా తరిగొప్పుల మీదుగా జనగాం వెళ్ళే బస్ ను ఎక్కించి ఆ గ్రామానికి వెళ్తున్న ప్రయాణికులకు అప్పగించి పంపించారు. గ్రామానికి మహిళా చేరుకునే వరకు హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి మానిటరింగ్ చేశారు.

# ప్రతి గడపకు ఎమ్మెల్యే కోరం కనకయ్య





- లబ్ధిధారుల ఇంటికి వెళ్ళి ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ.
- ప్రతి గడపకు సంక్షేమ పథకం పేరుతో ఎమ్మెల్యే నూతన ఒరవడికి శ్రీకారం.
- బిఆర్ఎస్ హయంలో గడీల పాలనకు ప్రతిరూపం,కాంగ్రెస్ పాలన పేదోడి గడపకు పథకం ప్రతిరూపం-ఎమ్మెల్యే కనకయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఇల్లందు /25 జూలై /అక్షరం న్యూస్ :ఇల్లందు నియోజకవర్గం చరిత్రలో పేదోడి గడపకు ప్రజా పాలన పేరుతో నూతన ఓరవడికి శ్రీకారం చుట్టి ఇల్లందు మున్సిపాలిటి పరిధిలో గల 24 వార్డులలో ఉన్న కళ్యాణ లక్ష్మీ లబ్ధిధారుల ఇళ్ళ వద్దకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి స్వయంగా బండి నడుపుకుంటూ వెళ్ళి చెక్కులను పంపిణి చేసిన ఇల్లందు నియోజకవర్గం ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి వెంట పాల్గోన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబుఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఆత్మ కమిటి చైర్మెన్ బోడా మంగిలాల్ మాజీ మున్సిపల్ చైర్మన్లు దమ్మలపాటి వెంకటేశ్వర్లు,మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము, యదలపల్లి అనసూయ, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, కార్యదర్శి జాఫర్, హరిహర క్షేత్ర చైర్మన్ గందే సదానందం, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్స్ పత్తి స్వప్న, వార రవి, అంకపాక నవీన్, ఆజాం, కొక్కు నాగేశ్వరరావు,1 నుండి 24 వార్డుల కార్యకర్తలు: సైదా మియా, ఎర్రసంగి ఎంకన్న, బొత్స ఎంకన్న, విజయ, మున్నా, చిల్లా భారతి, నాని, కుమార్, శంకర్, శ్రీను, కమల్ కోరి, గోపగాని రాజు, పడిదల నవీన్, రవిశంకర్, మెరుగు కార్తీక్, స్కూటీ శీను, ఎల్లయ్య, గోచికొండ శ్రీదేవి, లోకేష్, పెద్దినేని హరినాథ్ బాబు, పండు, రాకేష్, బక్కతట్ల వెంకన్న, బొల్లి రాజు, వాసుదేవ్, చిన్ని సింగ్, సుదర్శన్ కోరి, ఉలింగ సతీష్, జీవి భద్రం, లింగంపల్లి శ్రీనివాస్, రవి, పెండ్యాల రాజు, కంచర్ల శీను, పందిళ్ళ వెంకటేశ్వర్లు, అను బాబు, యూత్ కాంగ్రెస్ ఈసం లక్ష్మణ్, నిలపు రమేష్, చిన్ని, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, బండి ఆనంద్, డి శివకుమార్, మేకల రాజేష్, వీర, పింగిలి నరేష్, మహిళా కమిటీ, యూత్ కాంగ్రెస్, ఐఎన్టీయూసీ నాయకులు, పట్టణ మండల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**మున్సిపల్ కమిషనర్ టీ. మల్లికార్జున్.**

హుస్నాబాద్/సిద్దిపేట జులై 25(అక్షరం న్యూస్)

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ టీ. మల్లికార్జున్ తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలో 100 రోజుల కార్యక్రమల కార్యచరణలో భాగంగా పురపాలక సంఘ కమిషనర్ ఆధ్వర్యంలో 18 వ వార్డులో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్, స్ప్రే, బ్లీచింగ్ చల్లడం లాంటి కార్యక్రమాలు చేశారు. మున్సిపల్ కమిషనర్ ఇంటింటికి తిరుగుతూ ఇంటి యజమానులకు సీజనల్ వ్యాధులపై అవగాహన చేస్తూ ఇంటి పరిసర ప్రాంతంలో టైర్లలో, పాత రంజన్లో, పాత కుండలలో,పాత డబ్బాలలో, కొబ్బరి బోండాలలో నిల్వ ఉన్న నీటిని పారబోయడం జరిగింది. 18 వ వార్డ్ లో రోడ్డుకి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఇంటిలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా నీరు నిల్వ ఉండడం వల్ల అనారోగ్య సమస్యలు(డయేరియా,మలేరియా , డెంగ్యూ వంటి జ్వరాలు) ఎదురవుతాయని, ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అనంతరం వార్డ్ లో కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను పరిశీలించి వారికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు సాంబరాజు,భవాని,వెంకటేష్ శివకుమార్, శ్రీధర్, మెప్మా రిసోర్స్ పర్సన్ పద్మ,ఆశ వర్కర్ ఏఎన్ఎం , అంగన్వాడి టీచర్,వాటర్ సప్లై ఇంచార్జి బూరుగు రవి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# " అవ్వ గారింటికి నేనెళ్ళి పోతా" జానపద పాటను ఆవిష్కరించిన ఏసిపి

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 25 అక్షరం న్యూస్:


రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన యూట్యూబ్ నటుడు, సినీ మాటల రచయిత, సింగరేణి ఉద్యోగి దుబాసి రాకేష్ దర్శకత్వంలో నాగేపల్లి గ్రామానికి చెందిన యూ నరేష్ నిర్మాతగా నిర్మించిన అవ్వగారింటికి నేనెళ్ళి పోతా జానపద పాటను శుక్రవారం గోదావరిఖనిలో గోదావరిఖని ఏఆర్ ఏసిపి ప్రతాప్ చేతుల మీదుగా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ అభిమాన సంఘాల జిల్లా చైర్మన్ గుడేటి రాజేష్, అమేజింగ్ స్టార్ వేముల అశోక్, దయానంద్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.






# చెరువు శిఖరం కబ్జా చేసి బీటీ రోడ్ వేసిన అధికారులు






- **ప్రభుత్వ రోడ్డుని కబ్జా చేసి బిల్డింగ్ కట్టిన పట్టించుకోని అధికారులు**
- **ప్రజావాణిలో కలెక్టర్ ఆదేశించి 30 రోజులైనా స్పందించని అధికారులు**

మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 25/అక్షరం న్యూస్ :-చెరువులను చెరబడితే చెరసాలకే జలవనరుల పరిరక్షణకే



కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తుంది ఆక్రమ దారుల్లో ఎంత గొప్ప వారు అయినా విడిచిపెట్టను చెరువుల ఆక్రమణల విషయంలో ఐరన్ హ్యాండ్‌తో అణిచివేస్తాం అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నీటిమూటలే అవుతున్నాయి.ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్ లో కట్టిన పేదవారి ఇల్లు కూలగొట్టడంలో ఉన్న బాధ్యత బడా బాబుల మీద లేదని గ్రామస్తులు అంటున్నారు. కేసముద్రం మండలం, అర్పణ పల్లి గ్రామంలో,అర్పణ పల్లి నుండి రాజనపల్లి మరియు ఊర్లవార్లవి పొలాలకు వెళ్లే మట్టి రోడ్డు ఒక బడ వ్యాపారి సంస్థ కబ్జా చేసి ఆ రోడ్డుపై బిల్డింగ్ నిర్మించడం జరిగింది. ఆ బిల్డింగ్ ను ఆ గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా అడ్డగోలుగా నిర్మించారని గ్రామపంచాయతీ ఎన్నో నోటీసులు ఇచ్చిన ఆ బడా వ్యాపారి పట్టించుకోకుండానే భవనం నిర్మించారని గ్రామస్తులు, గ్రామపంచాయతీ వారు తెలపడం జరిగింది.ఆ రోడ్డుపై బిల్డింగ్ నిర్మించి ఆ మట్టి రోడ్డును కిలోమీటర్ పొడవు కబ్జా చేసి ప్రభుత్వ సొమ్ము కాజేస్తున్న రెవెన్యూ అధికారులు ఇటు కన్నెత్తి చూడలేదని అక్కడున్న కొంత మంది యువకులు తెలిపారు. అంతేకాకుండా అర్పణపల్లి చెరువు శివారులో సర్వేనెంబర్ 4 లో 74 ఎకరాల విస్తీర్ణ కలదు.దాని క్రింద 150 ఎకరాల సాగు విస్తీర్ణ కలదు. ఆ బడ వ్యాపారి మా ఊరి చెరువు ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్ పై కిలోమీటర్ పొడుగు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మించిన పట్టించుకోని కేసముద్రం రెవెన్యూ అధికారులు అని చెప్పుకొస్తున్నారు.చెరువులో కొంత నీరు రాగానే నిండి చెరువు పై ఉన్న సాగు భూముల పంటలు మునిగిపోతున్నాయని చెరువు విస్తీర్ణం తగ్గడంతో నీరు స్టోరేజ్ రెండు పంటలకు రావడం లేదని అర్పణ పల్లి రైతులు మొరపెట్టుకుంటున్నారు.ఆయా చెరువు క్రింద ఎండాకాలం పంట భూములు విస్తీర్ణం ఎంతగానో తగ్గిందని రైతులు చెబుతున్నారు.ఈ ఆర్ అండ్ బి రోడ్డు కారణంగా నీరు స్టోరేజ్ తగ్గి ఎండాకాలం పంట పొలాలకు నీరు అందక పంట చేతికొచ్చే సమయంలో మొత్తం ఎండిపోతుందని పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని రైతన్న కన్నీరు మున్నీరు అవుతున్నారు. కావున ఈ సమస్యను సంబంధిత అధికారులు పరిష్కరిస్తానని అక్కడున్న గ్రామస్తులు ప్రజలు పేర్కొన్నారు.





# "అత్తగారింటికి నేనెళ్ళి పోతా" జానపద పాటను ఆవిష్కరించిన ఏసిపి






రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 25 అక్షరం న్యూస్:

రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన యూట్యూబ్ నటుడు, సినీ మాటల రచయిత, సింగరేణి ఉద్యోగి దుబాసి రాకేష్ దర్శకత్వంలో నాగేపల్లి గ్రామానికి చెందిన యూ నరేష్ నిర్మాతగా నిర్మించిన అత్తగారింటికి నేనెళ్ళి పోతా జానపద పాటను శుక్రవారం గోదావరిఖనిలో గోదావరిఖని ఏ ఆర్ ఏసిపి ప్రతాప్ చేతుల మీదుగా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ అభిమాన సంఘాల జిల్లా చైర్మన్ గుడేటి రాజేష్, అమేజింగ్ స్టార్ వేముల అశోక్, దయానంద్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోఎరువుల షాపులను తనిఖీ చేసిన పోలీసులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్),జూలై 25: మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను ఎస్ ఐ డి.నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం తనిఖీ చేశారు. షాపులలోని స్టాక్ రిజిస్టర్లను పరిశీలించడంతో పాటు ఎరువులను స్టాక్ చేసే గోదాములను సందర్శించి స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్లను, స్టార్ వివరాలతో కూడిన



బోర్డులను రైతులకు తెలిసేటట్లు అందుబాటులో ఉంచాలని ఫర్టిలైజర్ షాపుల యాజమానులకు సూచించారు, అడిగిన రైతులందరికీ ఎరువులను అందజేయాలని కోరారు, రైతులందరికీ ఎరువుల షాపుల యజమానులు సహకరించాలని కోరారు కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్.



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 25/అక్షరం న్యూస్:-అన్నారం షరీఫ్ దర్గా ఉమా సాయి గార్డెన్లో శుక్రవారం కేసముద్రం మున్సిపాలిటీ చెందిన నక్షత్ర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడైన తండా మహేశ్వరి- వీరన్న కుమారుడు,కోమల- విజేందర్ కుమారుడు తండా అయాన్స్ మొదటి పుట్టినరోజు సందర్భంగా హాజరు అయ్యి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించిన కేసముద్రం మాజీ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్.కార్యక్రమంలో నక్షత్ర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నర్సింగం వెంకన్న, గొట్టం సుభాష్,గొట్టం లక్ష్మణ్, నారాయణ,రేణిగుంట్ల సుధాకర్,డోజర్ వెంకన్న,మధు వేణుగోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తుల పట్టివేత



పెద్దపల్లి టౌన్ జూలై 25 అక్షరం న్యూస్

పెద్దపల్లిలో ఉదయం 10.45 గంటలకు పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా పోలీసు వారిని చూసి పారిపోతున్న రేకుర్తి గ్రామానికి చెందిన బండారి శివకుమార్ వయస్సు 20 సంవత్సరాలు జంగపల్లి రామ్ చరణ్ వయస్సు 18 సంవత్సరాలు అను ఇద్దరు వ్యక్తులను పట్టుకొని పంచుల సమక్షంలో వారి వద్ద గల బ్యాగు లో నుండి సుమారు 5000 విలువగల 199.15 గ్రాముల ఎండు గంజాయిని సీజ్ చేయనైనది వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి కేస్ నమోదు చేసినట్టు తెలిపారు

## సహాయంలో చెయ్యందిస్తారు - ఆపదొస్తే ఆప్తబాంధవులు..

**స్నేహితుల ఔదార్యం.. వైద్యానికి ఆర్థిక సాయం**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -25(అక్షరం న్యూస్ )

ఎవరైనా సరే ఆపదలో ఉన్నామంటే చాలు వెంటనే స్పందిస్తారు. అనారోగ్యం బారినపడి వైద్యం చేయించుకోలేని దుస్థితిలో ఉన్నట్లు తెలిస్తే వారికి తమవంతు సాయమందిస్తారు. సొంత నిధులతో పాటు విరాళాలు సేకరించి వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న బాధితులకు సాయపడతారు. ఆపన్నులకు అండగా నిలుస్తూ ఆప్తులుగా సేవలందిసున్న కొండాపూర్ గ్రామం లో 2010లో పదోవ తరగతి చదువుకున్న స్నేహితులు (బ్యాచ్)ఆరోగ్య సమస్య లతోబాధ పడుతున్న ఒకప్పటి తమ తోటి విద్యార్థి చికిత్స కోసం పూర్వ విద్యార్థులు సంఘటితమై ఆర్థిక సాయం అందించారు. తమ చిన్ననాటి సహ విద్యార్థి తిరిగి సంపూర్ణ ఆరోగ్య వంతుడు కావాలని ఆకాంక్షించారు.ముస్తాబాద్ మండల పరిధిలోని కొండాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2009 - 2010 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా కలిసి వారి తోటి విద్యార్థి మిత్రుడు వెంకటేష్ ఆరోగ్య సమస్య లతో బాధపడుతుండడం తో వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 21 వేలు ఆర్థిక సాయం అందించారు. స్నేహితుని కుటుంబానికి అండగా నిలవడంతో పలువురు వీరిని అభినందించారు.



## వ్యవసాయం అతిపెద్ద ఉత్పాదక రంగం

**దానిని ప్రోత్సహిస్తే ఆర్థిక పురోగతి**



న్యూఢిల్లీ,జూలై25 అక్షరం న్యూస్:
స్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగ నిపుణులు ఇదే అభిప్రాయ పడుతున్నారు. నిరుద్యోగులు గ్రామాలకు తరలాలని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమీ సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని నిపునుల హెచ్చరికలు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి.

## శ్రాణమాసం ఆరంభం

**శుభకార్యాలకు మంచి రోజులు**

విశాఖపట్టణం,జూలై25 అక్షరం న్యూస్:
గురువారంతో ఆషాఢ మాసం వెళ్లిపోయింది. మహిళలు ఎంతో పవిత్రంగా భావించే శ్రావణమాసం శుక్రవారం నుండి ప్రారంభం అయ్యింది. ఈ సంవత్సరంలో మాసం తొలిరోజునే శుక్రవారం కావడంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇక శుక్రవారం నుంచి కొనసాగే శ్రావణంలో ఎన్నో పర్వదినాలు పలకరించనున్నాయి. నాగుల చవితి, మంగళగౌరీ వ్రతం, వరలక్ష్మి వ్రతం, రాఖీ పౌర్ణమి రానున్నాయి. పౌర్ణమి నుంచి రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు జరుగనున్నాయి. కృష్ణాష్టమి పర్వదినాలు రానున్నాయి. ఈ మాసమంతా వైష్ణవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందనడంలో సందేహం లేదు. పూలమార్కెట్లకు శ్రావణ శోభ వచ్చింది. ఆనందపురం మండలంలోని వేములవలస రోజువారీ పూలమార్కెట్‌కు శ్రావణ శోభ సంతరించుకుంది. శుక్రవారం నుంచి శ్రావణమాసం ప్రారంభం కావడంతో మార్కెట్‌కు కొనుగోలుదారుల తాకిడి అధికమైంది. వరలక్ష్మి వ్రతానికి సంబంధించిన పూజా సామాగ్రిని కొనుగోలు చేయడానికి నగరం నుంచి మహిళలు అధికసంఖ్యలో వస్తున్నారు. దీంతో మార్కెట్‌లో అమ్మకాలు జోరుగా ఊపందుకున్నాయి. ఆషాఢమాస ప్రభావంతో ఇప్పటివరకు బోసి పోయిన మార్కెట్ శ్రావణమాస రాకతో వ్యాపారస్తుల్లో నూతనోత్సాహం సంతరించుకుంది. ఇక్కడి ఆలయాల్లో కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## రోజుకు 7 వేల అడుగులతో ఆరోగ్యం మరింత పదిలం

**గుండె జబ్బు నుంచే కాదు డిమెన్షియా, డిప్రెషన్ నుంచీ రక్షణ**

న్యూఢిల్లీ, జూలై 25: అక్షరం న్యూస్:
రోజుకు రెండు వేలు కాదు... 7,000 అడుగులు వేయండి. మీ గుండె మాత్రమే కాదు... మీ మానసిక ఆరోగ్యమూ పదిలంగా ఉంటుంది అంటూ 'ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్' పాత్రిక ఓ విశ్లేషణాత్మక వ్యాసాన్ని ప్రచురించింది. సిడ్నీ విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియాలోని ఇతర సంస్థలు, యూకే, స్పెయిన్, నార్వేకు చెందిన పరిశోధకుల బృందం ఈ వ్యాసాన్ని ప్రచురించింది. కేవలం గుండె సంబంధిత సమస్యలపై మాత్రమే కాకుండా మానవ ఆరోగ్య అంశాలన్నింటిపైనా దృష్టి పెడుతూ 1.6 లక్షల మందిపై పరిశోధనలు చేసి 2014-25 మధ్య కాలంలో ప్రచురించిన 88 పరిశోధనా పత్రాలను ఈ బృందం విశ్లేషించింది. నిత్య జీవితంలో అంత చురుకుగా లేని వయోజనులు ఆరోగ్యం కోసం రోజుకు 10 వేల అడుగులు వేయాలని ఒక అనధికారిక సమాచారం ప్రచారంలో ఉంది. కనీసం రెండు వేల అడుగులు వేయాలని గతంలో కొన్ని పరిశోధనలు చెప్పాయి. రోజుకు 7 వేల అడుగులు అన్నది మరింత ఆచరణాత్మకం, ఆరోగ్యకరం అని తాజా వ్యాసం పేర్కొంది. మరణకారక అనారోగ్యాన్ని 47% తగ్గిస్తుందని, గుండె జబ్బు వచ్చే అవకాశాలను 25 శాతం, గుండె జబ్బుతో మరణించే అవకాశాలను 47% తగ్గిస్తుందని వ్యాసం పేర్కొంది. క్యాన్సర్ కారక మరణ ప్రమాదాన్ని 34 శాతం, టైప్ 2 మధుమేహం వ్యాధి వచ్చే అవకాశాన్ని 14% తగ్గిస్తుందని వివరించింది. నిత్యం వేసే ఏడు వేల అడుగులు... చిత్తవైకల్యం(డిమెన్షియా) కలిగే అవకాశాన్ని 38 శాతం, మానసిక కుంగుబాటుకు లోనయ్యే అవకాశాలను 22 శాతం తగ్గిస్తుందని పరిశోధకుల బృందం వివరించింది.

# సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ !



న్యూఢిల్లీ,జూలై25 అక్షరం న్యూస్:
పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షలు ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అసవరమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటునన బీహార్ ఓటరల్ జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు.రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. చచ్చినట్లు అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమీషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరు తోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపిలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకో వాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్దం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలనే పార్లమెంటులో చర్చించడం లేదు. రాజకీయ పార్టీల ప్రాధాన్యాలు మారాలి. ప్రజల సమస్యలను ఎంచుకున ముందకు సాగితేనే మంచిది.


# శ్రావణమాసం ఆరంభం

**వ్రతాలు, నోములకు పెద్దపీట**



తిరుమల,జూలై25 ( అక్షరం న్యూస్:
తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. శ్రావణ మాసం వర్ష ఋతువులో వస్తుంది.. కనుక విరివిగా వర్షాలు కురుస్తాయి. ఈ నెల హిందువుల లోగిళ్ళు ఆలయాలను తలపిస్తాయి. విష్ణువు, లక్ష్మీదేవులకు అత్యంత ఇష్టమైన మాసం శ్రావణ మాసం.. ఈ నెలలో మహిళలు వ్రతాలు, నోములు, పూజలను ఆచరిస్తారు. ఈ నెలలలో ఆచరించే పూజల వలన విశేష ఫలితాలు లభిస్తాయని పెద్దల చెబుతారు. పౌర్ణమి రోజున చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు.. కనుక ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. శ్రీ మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం.. ఈ నక్షత్రం పేరుతొ ఏర్పడిన శ్రావణమాసం అని.. ఈ మాసంలో చేసే పూజలు అత్యంత ఫలప్రదమని పురాణాల కథనం. లక్ష్మి ప్రదమైన మాసం.. శ్రావణ మాసం ఈ ఏడాది జూలై 25 వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యింది. శ్రావణ మాసం వచ్చిందంటే చాలు మహిళలు ఆనందిస్తారు. తొలిరోజే శుక్రవారంతో ప్రారంభం కావడం విశేషం. ఇకపోతే శ్రావణం ప్రధానంగా వ్రతాలు, నోములకు ప్రసిద్ధి. మంగళవారం మంగళగౌరి వ్రతం.. ఈ మాసంలో మంగళవారం రోజున మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు. పార్వతి దేవికి మరొక పేరు గౌరీ దేవిని పూజిస్తారు. ముఖ్యంగా కొత్తగా పెళ్ళయిన వధువులు.. తప్పనిసరిగా ఈ వ్రతాన్ని చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలు నిండు ముత్తయిదువులుగా జీవిస్తారని ప్రతీతి. ఈ మాసంలో శ్రీ వరలక్ష్మి దేవిని పూజిస్తూ.. ప్రతి శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. ముఖ్యంగా పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు వరలక్ష్మీవ్రతాన్ని ఆచరిస్తారు. ఈ రోజున వరలక్ష్మి దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానమని నమ్మకం. అంతేకాదు ఈరోజున లక్ష్మిదేవిని పూజిస్తే అష్టయిశ్వర్యాలైన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం. లక్ష్మిదేవి అనుగ్రహంతో కుటుంబం సుఖ సంతోషాలతో నెలకొంటుందని విశ్వాసం. దీపావళి తర్వాత జరుపుకొనే నాగులచవితి లాగ.. కొన్ని ప్రాంతాల్లో నాగుల పంచమిని జరుపుకుంటారు. ఈ రోజున నాగులకు పూజలను నిర్వహిస్తారు. పుట్ట వద్దకు వెళ్ళి పాలు పోసి, నాగ దేవతను పూజిస్తారు. ఉపవాసం ఉంటారు. శ్రావణశుద్ధ ఏకాదశిని పుత్రదా ఏకాదశి లేదా లలిత ఏకాదశి అంటారు. సంతానం లేనివారు వ్రతాన్ని ఆచరించడం శుభఫలితాను ఇస్తుంది. అంతేకాదు ఈరోజున గొడుగు దానమిస్తే విశేష ఫలితాన్ని పొందవచ్చని పురాణాలు పేర్కొన్నాయి. శ్రావణ రాఖీపూర్ణిమ లేదా జంధ్యాల పౌర్ణమి రోజు తన సోదరిని మేలు కోరుతూ సోదరి.. సోదరుని చేతికి రాఖీ కట్టే పండుగే ఈ రాఖీ పూర్ణిమ. అన్నదమ్ములకు రాఖీ కట్టి, నుదుట బొట్టు పెట్టి అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరిని ఆశీర్వదించి కానుకలివ్వడం ఆనవాయితీ. దీనినే జంధ్యాల పౌర్ణమి అని కూడా అంటారు. యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్తది ధరించడం ఆచారం. అందుకనే ఈ పౌర్ణమిని జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. శ్రావణ పున్నమి రోజున శ్రీమహావిష్ణువు వేదాలను రక్షించడం కోసం హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. అందుకనే ఈరోజున కొన్ని ప్రాంతాల వారు హయగ్రీవ జయంతిగా జరుపుకుంటారు. అయన అనుగ్రహం కోసం పూజలు నిర్వహించి.. శనగలు, ఉలవలతో గుగ్గిళు ళ్ళ చేసి నైవేద్యంగా సమర్పిస్తారు. తుంగభద్రానది తీరంలో మంత్రాలయంలో కొలువైన శ్రీ గురు రాఘవేంద్రస్వామి జయంతి వేడుకలను శ్రావణ కృష్ణ విదియరోజున ఘనంగా నిర్వహిస్తారు. దుష్టశిక్షణ.. శిష్టరక్షణ కోసం శ్రీ మహావిష్ణువు ఎత్తిన ఎనిమిదో అవతారమే శ్రీకృష్ణ అవతారం. శ్రీకృష్ణపరమాత్మ జన్మించిన రోజు శ్రీకృష్ణాష్టమి. ఈరోజుని కృష్ణాష్టమి గా దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. ఈరోజు ఉట్టికొట్టడం ఆచారం. ఈ మాసంలో బహుళ పక్షంలో వచ్చే ఏకాదశిని కామిక ఏకాదశి అని అంటారు. ఈరోజున నవనీతాన్ని (వెన్న) దానం చేయడం వలన ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని నమ్మకం. శ్రావణ మాసములో కృష్ణపక్ష అమావాస్యని పొలాల అమావాస్యగా పిలుస్తారు. సంతానం కోసం ఈరోజున మహిళలు ప్రత్యేక పూజను నిర్వహిస్తారు. ఈరోజున అమ్మవారిని పూజిస్తే.. పిల్లలు కలుగుతారని నమ్మకం.

# లక్ కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి



తొలి సినిమాతోనే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టికి అదృష్టం ఎక్కువ కాలం నిలవలేదు. శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు వంటి సినిమాల్లో కృతి ఓకే అనిపించుకున్నా.. ఆ తర్వాత వరుసగా చేసిన సినిమాలు మాత్రం ఆమెను స్‌ఆర్‌గా నిలబెట్టలేక పోయాయి. ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాకపోవడంతో ఆమెపై ఆసక్తి తగ్గిపోయింది. చివరగా.. 'మనమే' చిత్రతో కూడా నిలవలేకపోయింది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో తమిళ సినిమాల వైపు దృష్టి పెట్టిన కృతి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది. ఈ రెండు సినిమాల పై ఆమె చాలా హోప్స్ పెట్టుకుంది. టాలీవుడ్‌లో మళ్లీ తన మార్క్ చూపించాలంటే, ఈ సినిమాల సక్సెస్ చాలా ఇంపార్టెరట్. ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్లు న్యూ ఫేస్‌లను ఎక్కువగా ఇంపార్టేన్స్ ఇస్తున్న సమయంలో, కృతిశెట్టి మళ్లీ గట్టిగా రీ ఎంట్రీ– ఇవ్వాలంటే, కంటెంట్ బేస్డ్ సినిమా లేదా.. పవర్‌ఫుల్ పాత్రతో రీబౌండ్ కావాల్సిందే. తమిళ సినిమాల్లోని ఆమె పనితీరు బాగుంటే, టాలీవుడ్‌కి తిరిగి రావడం పెద్ద విషయమేమీ కాదు.అంటే కోలీవుడ్‌లో ఆమె చేసిన ఈ కొత్త ప్రయత్నం ఆమె ఫేట్‌ని మళ్లీ ఎత్తుకు తీసుకెళ్తుందా లేదా అన్నది. అందుకే ఇంతకు ముందు గ్లామర్ షో విషయంలో రిజర్వ్డ్‌గా ఉండే కృతి.. ఇప్పుడు మాత్రం ఫుల్ రెచ్చిపోయి ఫోటోషూట్‌లలో కొత్త లుక్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల ఛాన్సులు తగ్గినా, అభిమానుల్లోనూ, ట్రెండ్‌లోనూ తన ప్రెజెన్స్‌ని కొనసాగించేందుకు ఆమె ప్రయత్నం చేస్తోంది.

## వార్ -2 ట్రైలర్ విడుదల

**అదరగొట్టిన ఎన్టీఆర్, హృత్రిక్**





జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న మల్టీస్టారర్ వార్–2 ట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఆగస్టు 14న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ను తాజాగా రిలీజ్ చేశారు. ఇందులో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పాత్రలకు సమాన న్యాయం దక్కినట్టు– కనిపిస్తోంది. ఇందులో ఎన్టీఆర్ ను హృతిక్ రోషన్ పాత్రకు సమానంగా యాక్షన్ సీన్లు ఇచ్చేశారు. ఎవరిని ఎక్కువ చేయకుండా.. ఎవరినీ తక్కువ చేయకుండా ఇందులో ఇద్దరినీ సమానంగా చూపించిన విధానినికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన టీజర్ పై ఎన్టీఆర్ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. ఈ టీ–జర్ పై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఎన్టీఆర్ ను కావాలనే తక్కువ చేసి చూపించారంటూ నానా రచ్చ చేశారు. అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్, యష్ రాజ్ ఫిలిమ్స్ ను సోషల్ మీడియాలో ఏకి పారేశారు. దాంతో మూవీ టీజర్ కు ఎన్టీఆర్ టీజర్లకు వచ్చేంత ఆదరణ రాలేదు. ఆ ఎఫెక్ట్ –ట్రైలర్ లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్టీఆర్ ను ఏ మాత్రం తక్కువ చేయకుండా ట్రైలర్ లో చూపించారు. ఒక రకంగా చెప్పాలంటే హృతిక్ రోషన్ పాత్ర కంటే ఎన్టీఆర్ పాత్రకు ఎక్కువ స్పేస్ ఇచ్చారు. ఇది ఆయన ఫ్యాన్స్ ను సంతృప్తి పరుస్తోంది. ఇప్పటి వరకు ఎన్టీఆర్ ఇలాంటి పాత్రలో కనిపించలేదు. ఇందులో ఆయన లుక్స్, యాక్షన్ లో ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టు–కుంటు–న్నాయి. ఇది చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో ఇద్దరూ సోల్జర్స్ అని.. ఇది వార్ అంటూ అశుతోష్ రానా చెప్పిన డైలాగ్ ను బట్టి ఇద్దరి పాత్రలు సమానంగానే ఉంటాయనే హింట్ అయితే ఇచ్చారు. మొత్తానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎఫెక్ట్ మూవీ –ట్రైలర్ పై బాగానే కనిపిస్తోంది. ఇదే ఇంపార్టెన్స్ థియేటర్లలో కనిపిస్తే ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు అంతకు మించి ఇంకేం కావాలి అంటున్నారు ట్రేడ్ పండితులు. ఈ మూవీ ఆగస్టు 14న రజినీకాంత్ కూలీ సినిమాతో పోటీ–పడుతోంది.

# చరిత్ర సృష్టించిన కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్



చెస్ ప్రపంచ కప్‌లో భారత్ చరిత్ర సృష్టించింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకున్న మొదటి భారత క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. ఫైనల్ చేరిన రెండో భారత క్రీడాకారిణిగా తెలుగు తేజం, గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి నిలిచింది. అంంతకు ముందు ఫిడె చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్లోకి ప్రవేశించిన తొలి భారత క్రీడాకారిణిగా కోనేరు హంపి చరిత్ర సృష్టించగా, ఈ జాబితాలో రెండో క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. భారతదేశానికి చెందిన గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి ఫిడే చెస్ ప్రపంచ కప్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం రాత్రి జరిగిన సెమీ–ఫైనల్ టై బ్రేక్‌లో చైనాకు చెందిన టింగ్‌జీ లేయిని ఓడించి కోనేరు హంపి ఫైనల్లోకి ప్రవేశించింది. ఈ విజయంతో కోనేరు వచ్చే ఏడాది జరగనున్న కాండిడేట్స్ టోర్నమెంట్‌కు నేరుగా అర్హత సాధించారు. ఫైనల్లో భారత్‌కే చెందిన దివ్య దేశ్‌ముఖ్‌తో హంపి తలపడనుంది.చెస్ ప్రపంచకప్‌లో రెండో సెమీఫైనల్ భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, చైనాకు చెందిన టింగ్‌జీ లేయి మధ్య జరిగింది. అయితే ఈ సెమీఫైనల్‌లో 2 క్లాసికల్ లెగ్‌లు డ్రాగా ముగియడంతో ఫలితాన్ని తేల్చడానికి టై బ్రేక్ నిర్వహించాల్సి వచ్చింది. గురువారం రాత్రి జరిగిన టైబ్రేక్‌లో చైనా క్రీడాకారిణి టింగ్‌జీని 5–3 తేడాతో ఓడించి కోనేరు హంపి ఫైనల్‌కు చేరుకుంది. చెస్ వరల్డ్ కప్‌లో ఫైనల్ చేరడం ఆమెకు ఇదే తొలిసారి. ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. తొలిసారి ఇద్దరు భారత క్రీడాకారిణులు ఫైనల్ చేరుకున్నారు. తెలుగు తేజం, భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, 19 ఏళ్ల టీనేజ్ సంచలనం దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్లో తలపడనున్నాయి. %ఖీ×ణజు% మహిళల చెస్ ప్రపంచ కప్ ఫైనల్ చేరుకున్న తొలి భారత క్రీడాకారిణి దివ్య. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి సైతం ప్రపంచ ఛాంపియన్, మాజీ ఛాంపియన్లను ఓడించి ఫైనల్ చేరింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్లో ఇద్దరు భారత క్రీడాకారిణులు తలపడనుండటంతో ప్రపంచం దృష్టి వీరి ఫైనల్ మ్యాచ్‌పై పడింది.



# పవన్ అభిమానుల అత్యుత్సాహం

## లండన్‌లో హరిహర వీరమల్ల నిలిపివేత

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీర మల్లు' చిత్రం లండన్‌లోని ఓ థియేటర్‌లో ప్రదర్శితమవుతుండగా అనూహ్య ఘటన చోటు– చేసుకుంది. సినిమా స్క్రీనింగ్ సమయంలో కొందరు అభిమానులు కాన్ఫెట్టి (రంగు కాగితాలు) చల్లడంతో, థియేటర్ సిబ్బంది వెంటనే స్క్రీనింగ్‌ను నిలిపివేశారు. గురువారం ఈ సినిమా విడుదల కాగా.. యూకేలోని ఓ సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో 'హరి హర వీర మల్లు' సినిమాను ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ సినిమాను చూడటానికి వెళ్లిన అభిమానులు తమ హీరోపై అభిమానాన్ని చాటుకునేందుకు థియేటర్ లోపల కాన్ఫెట్టి చల్లడం మొదలుపెట్టారు. ఇండియాలో తమ హీరోలకు ఇలాంటివి చల్లడం మనకు కనిపిస్తునే ఉంటాయి. అయితే విదేశాల్లోని థియేటర్లలో ఇలాంటి వాటికి అనుమతిలేదు. ఒకవేళ ఇలా పేపర్లు చింపి వేయాలి అనుకుంటే ముందుగానే థియేటర్ యాజమాన్యం వద్ద అనుమతిని తీసుకోవాలి. అయితే పవన్‌పై అభిమానం చూపేందుకు కాన్ఫెట్టిని చల్లిన అభిమానులపై




థియేటర్ సిబ్బంది సీరియస్ అయ్యింది. దీంతో వెంటనే స్పందించి సినిమా ప్రదర్శనను నిలిపివేశారు. కాన్ఫెట్టి చల్లిన అభిమానులను థియేటర్ నుండి బయటకు వెళ్లిపోవాలని, ఇలాంటి చర్యలు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# పుట్టిన రోజు సందర్భంగా 'సుందర కాండ' రిలీజ్ డేట్

ప్రముఖ నటుడు నారా రోహిత్ బర్త్ డే జూలై 25. ఈ సందర్భంగా అతని తాజా చిత్రం 'సుందరకాండ' రిలీజ్ డేట్ ను మేకర్స్ ప్రకటించారు. ఆగస్ట్ 27న ఈ సినిమా వినాయక చవితి కానుకగా విడుదల కాబోతోంది. ఈ విషయాన్ని ఓ స్పెషల్ వీడియో ద్వారా తెలియచేశారు. ఆగస్ట్ 27 అంటే బుధవారం. లాంగ్ వీకెండ్ ఈ మూవీకి కలిసివస్తుందని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు.

ఇప్పటికే వెంకటేశ్ హీరోగా కె. రాఘవేంద్రరావు 'సుందర కాండ' మూవీని తెరకెక్కించారు. అలానే 'అల్లరి' నరేశ్ హీరోగా బాపు ఓ 'సుందరకాండ'ను రూపొందించారు. వెంకీ 'సుందరకాండ' సూపర్ హిట్ అయితే నరేశ్ 'సుందర కాండ' భారీ పరాజయాన్ని పొందింది. అయితే 'సుందరకాండ' పేరుతోనే ఇప్పుడు నారా రోహిత్ హీరోగా ఓ సినిమా రూపుదిద్దుకుంది. ఇది నారా రోహిత్ కు 20వ చిత్రం కాగా, ఈ సినిమా ద్వారా వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేశ్ మహంకాళి దీనిని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో శ్రీదేవి విజయ్ కుమార్‌తో పాటు వృతి వాఘాని హీరోయిన్లుగా నటిస్తున్నారు. దీనికి లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చారు. సిద్ శ్రీరామ్ పాడిన ఫస్ట్ సింగిల్ బహుసా బహుసా చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రానికి ప్రదీప్ ఎం వర్మ సినిమాటోగ్రఫీ అందించగా, రోహన్ చిల్లాలే ఎడిటర్, రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్. సందీప్ ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. దాదాపు నెలలో సినిమా విడుదల కానున్నందున మేకర్స్ ప్రమోషన్స్ ముమ్మరం చేయనున్నారు. ఈ సినిమాలో నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, సత్య, అజయ్, వీటీవీ గణేష్, అభినవ్ గోమటం, విశ్వంత్, రూప లక్ష్మి, సునైనా, రఘు బాబు ఇతర ప్రధాన పాత్రలు పోషించారు.'బాణం' సినిమాతో 2009లో హీరోగా ఎంట్రీ ఇచ్చిన నారా రోహిత్... ఆ తర్వాత 'సోలో' హీరోతో చక్కని విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఆ తర్వాత చేసిన సినిమాలేవీ పెద్దంత ఆడలేదు. 'ప్రతినిధి' సినిమాతో మరోసారి నటుడిగా మంచి మార్కులు వేయించుకున్న నారా రోహిత్ ఇటీవల దానికి సీక్వెల్ గా 'ప్రతినిధి 2' సినిమా చేశారు. ఈ సినిమాలో నటించిన సిరీ లెల్లాతోనే రోహిత్ వివాహ నిశ్చితార్థం జరిగింది. అయితే... నారా రోహిత్ తండ్రి మరణంతో ఈ వివాహం వాయిదా పడింది. అతి త్వరలోనే సిరీ మెడలో రోహిత్ మూడు ముడులు వేయనున్నాడు. ఈ నేపథ్యంలో జనం ముందుకు రాబోతున్న 'సుందరకాండ' అతన్ని సక్సెస్ ట్రాక్ ఎక్కిస్తుందేమో చూడాలి.

## విశ్వంభర షూటింగ్ బిజీలో చిరంజీవి

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'విశ్వంభర' సినిమా షూటింగ్ శరవేగంగా పూర్తి కావస్తోంది. ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సోషియో–ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి తాజాగా అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు వశిష్ఠ. ఈ మూవీ చివరి షెడ్యూల్ షూటింగ్ తాజాగా స్టార్ట్ అయినట్లు– మెగాస్టార్ చిరంజీవి సెట్స్‌లో జాయిన్ అయినట్లు– ప్రకటించాడు. ఈ సందర్భంగా సెట్స్‌లో ఉన్న చిరు ఫొటోను పంచుకున్నాడు. అయితే లాస్ట్ షెడ్యూల్‌లో పాటను చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను 'విశ్వంభర' సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. 'విశ్వంభర' సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## తాండవం షూటింగ్‌లో బాలకృష్ణ

చిత్రసీమలో కొన్ని కలయికలు ఎంతో ప్రత్యేకం. వాళ్లు మళ్లీ జట్టు కట్టారంటే చాలు... అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తారు. నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కలయిక అలాంటిదే! వరుసగా మూడు సినిమాలతో సంచలన విజయాల్ని సొంతం చేసుకున్నారు ఈ ఇద్దరూ. నాలుగో చిత్రం కోసం మరోసారి జట్టు– కట్టారు. ఆ చిత్రం విజయవంతమైన 'అఖండ'కి కొనసాగింపుగా 'అఖండ 2: తాండవం' పేరుతో రూపొందుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ సరసన సంయుక్తా మేనన్ నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అడవుల్లో చిత్రీకరణ సాగుతోంది. వారం రోజులపాటు– సాగే ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణపై కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు– సినీ వర్గాలు తెలిపాయి. దసరా సందర్భంగా సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: సి.రాంప్రసాద్, సంతోశ్ డిటాకే, కళ: ఎ.ఎస్.ప్రకాశ్, కూర్పు: తమ్మిరాజు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609